Estd, 1930. "Zamin Ryot", Nellore. R. No. M. 3152.
A National Kisan Weekly.
8 పేజీలు అణా:

జమీన్ రైతు

సంపుటం 13
సంచిక 16

శుక్రవారము : నెల్లూరు : 17—4—42

నెల్లూరు వెంకట్రామానాయుడు.
సంపాదకుడు:

తిరిగీ

నెల్లూరు గలాటాలు

కత్తిపోట్లు, 5 మరణాలు 20 మందికి దెబ్బలు, 20-30 యిండ్లు తగులబెట్టబడుట, కొత్తహాలు సినీమా పరజాల పరశురామప్రీతి, పోలీసు కాల్పులు ఇంకా—

[మా ప్రత్యేక విలేఖరి]

11-3-42 తేది వేదగిరి నరసింహస్వామి ఉత్సవంలో టవున్ పోలీసుస్టేషన్ కిరుప్రక్కల గలాటా జరిగింది.

★

17-3-42 తేది ఉత్సవంలో జండావీధి, గరళ వీధుల్లో గలాటాజరగడం, పోలీసుకాల్పులు జరగడం, పాఠకులకు జ్ఞప్తిలోనున్న విషయాలే.

★

తర్వాత అనేక ఉత్సవాలు డిక్రీప్రకారం మసీదులముందు మేళతాళాలతో నిరాఘాటంగా జరిగిపోయినవి.

14 తేది.

నవాపేటలో ఉడయవార్ల ఉత్సవానికి 12 తేదినుండి 21 తేది వరకు లైసెన్సు ఇవ్వబడింది. తే 14-4-42 ది 3 గం॥ కుముందే ఉత్సవం శైలు దేరినందున పోలీసు బందోబస్తు లేదంటారు. ఉత్సవం ఉత్తరాన్నుండి కోడూరు రోడ్డును దాటుకొని చుండూరు రామానుజం శెట్టి యింటి ముందుకు వచ్చింది. కొద్దిమంది హిందువులు, బాజా భజంత్రీలు, మోతగాండ్లు మాత్రమే యున్నారు.

ఈరోజు గల్భాజరుగుతుందని పోలీసుగాని, హిందువులుగాని అనుకోలేదు. మహమ్మదీయులు మాత్రం ముందుగా రాళ్ళు, సోడాబుడ్లు చేర్చుకొని గల్భాకు సిద్ధంగా వున్నట్టున్నది. దేముడు రామానుజం శెట్టిగారింటి ముందుకువచ్చాడు. దక్షిణంగా షుమారు 50 యిండ్ల మహమ్మదీయులు, మసీదువుంది. మసీదుకు 50 గజాలదూరానికి రాకముందే మహమ్మదీయులు రాళ్లు, సోడాబుడ్లు విసిరారు. తర్వాత షుమారు 70 మంది ముస్లిములు ఉత్సవంలోదూరి మోతగాండ్లు, వగైరాలను కత్తులు బరిశలతో పొడిచారు. మోతగాండ్లు దేముణ్ణి క్రిందపడవేశారు. తర్వాత దేముడు నగలు రు 400 లవి అపహరించారట. కొందరికి రాతిదెబ్బలు, కొందరికి కత్తిపోట్లుతగిలినవి 4గురు హిందువులకు దెబ్బలు, ఇందులో 3గురు ఆసుపత్రిలో వున్నారు. అబ్దుల్ ఖాదర్ నే మహమ్మదీయుణ్ణి హిందువులు పొడిచారు. ఇతను ఆసుపత్రిలో 14 తేది రాత్రి మరణించాడు. చిమకుర్తి మల్లయ్యకు మూతిమీద రాతిదెబ్బ. ఈగలాటా సర్దుబాటుకని దూరిన పెనుబోలు సుబ్బయ్యకు గూడ ఒక రాతిదెబ్బతగిలింది. ఆసుపత్రిలోవున్న 3గ్గురిలో పల్లిపాటి పుల్లయ్య, పట్నం రమణయ్యగారలకు బలమైనకత్తిపోట్లు. ఇందులో పుల్లయ్య ప్రమాదంలోవున్నాడు. మహమ్మదీయులుకొందరు గుండ్లపల్లిలక్ష్మణ చెట్టియార్ అంగడిలూటీచేశారు. షుమారు 200 రూపాయలు నష్టముంటుంది.

★

లంకాదహనం

ఆచుట్టుప్రక్కలున్న మహమ్మదీయులయిండ్లు తగులబెట్టబడెను. షుమారు 20,30 యిండ్లు భస్మమైపోయినవి. ఒక బండిని గూడ మంటలో వేశారు. ఈయిండ్ల సమీపంలోవున్న రామానుజం శెట్టిగారి గడ్డివామిగూడా తగులబడింది. సర్వభక్షకుడైన అగ్నిదేముడికి హిందువుల గడ్డివామి అయినపాట బర్రా ఏమిటి?

★

ఈరాత్రి 7-30 గం॥ లప్పుడు హెల్తుడిపార్టుమెంటు అప్పయ్య తమ్ముడు మూలపేట వాస్తవ్యుడు వుద్దండి వెంకటసుబ్బయ్య సైకిల్ రోడ్డుమీద పోతుంటే బలంగా గొట్టారు.

★

14 తేది రాత్రి 7 గం॥ లప్పుడు యేటివడ్డున హిందువుల సమాధుల ప్రదేశమైన బోడిగాడితోటకు తూర్పున ఒకతోటలో మడవకడుతుండగా 20 సం॥ వయస్సుగల ఖాజామియ్యా అనే ముస్లిమును పొడిచారు, అక్కడే చచ్చాడు.

★

14 తేదిరాత్రి ఆదవాండ్లతోటి బస్సులో వుండగా నస్సేటిప్పగోడుకు అబ్దుల్ రహిమాన్‌ను రాతితో కొట్టారు. కణతమీద కొద్ది గాయమైనది.

★

14 తేది సాయంత్రం 7-30 గం॥ కు కోటి బాక్టరు సర్వేపల్లి వెంకటసుబ్బయ్యయింటికి పడమర వీధిలో చేబాల పట్టాభిరామిరెడ్డిగారి బాటి ప్రవరు మహమ్మద్ సర్దార్ అలీ అనువానిని కుడి కంటిమీద, వీపుమీద పొడిచారు. ఈ రెడ్డియువరు హిందువులతుడ పారమార్థికానికి పోయినందుకు యీగాశాస్తి జరిగింది. ఈ మని సుంగర రామయ్య వగైరాలు వస్తుండినకారు దారిలో చెడిపోయి ఆకారుడ్రయివరు చేతగానందున దారిన సైకిల్ మీద వస్తుండిన ఈ మహమ్మద్ సర్దార్ అలీ పారమార్థికచింతతో బాగుచేసి ఆ కారును నెల్లూరుకు చేర్చినందుకు ఈ అపకారం అనుభవించాడు.

★

14 తేది సాయంత్రం 6 గం॥ కు గాయకపాయి పీర్ కాశింసాహెబ్ అనుఅతనిని ముంగమూరు వారివీధిలో పొడిచారు.

★

14 తేది రాత్రి చిన్నబజారులో పద్మనాభుని సుబ్బరామయ్యషాపు లూటీ చేయబడింది. పది వందలు నష్టం.

15 తేది.

15-వ తేది ఉదయం 9 గంటలకు నవాపేట గేటువద్ద పఠాన్ రహమత్ ఖాన్ అనే 12 సంవత్సరముల కుర్రవాణ్ణి పొడిచారు కొద్దిపాటి గాయము.

★

15 ఉదయం జాఫర్ సాహెబ్ కాల్వ ఉత్తరప్రక్క కల్లు అంగడికి తూర్పు 1-వ ఫర్లాంగులో రోడ్డులో ఒక మహమ్మదీయుని హిందువులు కొట్టారు, అతనిబండిగూడాతగులబెట్టారు. బండిలోవున్న మహమ్మదీయ స్త్రీలనుమాత్రం గౌరవంగాచూచి వదలిపెట్టారట.

★

బజారులో టవున్ పోలీసుస్టేషన్‌కు దక్షిణంగా 50 గజాల్లో ఖాజ్యకాల వీధికి దక్షిణపుప్రక్కనున్న తిరువీధుల సుబ్బమ్మ అను ఒక వైశ్య వితంతువును 14 తేదిరాత్రి గొంతుపిసికిచంపబడియున్నది.

★

15 తేది ఉ॥ 10 గం॥ లకు మిషన్ హైస్కూలు పైన్సుటీచరు జి. శంభుదాసు పంతులను పెద్దబజారులో పొడిచారు.(మార్కెట్టుకు వుత్తరంగా)

★

15 తేది ఉ॥ 11 గం॥ లకు జండావీధిలో స్టోన్ హౌసుపేట పాలివీధి కావురస్తుడు నందం వెంకయ్యను పొడిచారు. రెండుచీరలు అపహరించారట.

★

15 తేది ఉ॥ 11 గం॥ లకు కటారిపాళెంవద్ద కోమటివీధి చాకలి పత్తిపాటి వెంకటసుబ్బయ్యను పొడిచారు.

★

15 తేది మధ్యాహ్నం లోకమహల్ వద్ద చక్కిరాల రామచంద్రయ్య (రెడ్డి)ను పొడిచారట.

★

144 సెక్షను – కత్తులు వగైరా ప్రమాదకర ఆయుధాలనుధరించి ఎవ్వరు బహిరంగవీధులలో తిరుగకూడదని 144 సెక్షను తే 15 ది ప్రకటించబడినది. ఇది రెండు వారాలు అమల్లోవుండును.

★

ఈమధ్యాహ్నం శిఖరంవారి వీధిలో దామ్ర మసీదుసమీపంలో గునుపాటి వమ్మాళ్వారు శెట్టిగారిని మహమ్మదీయులు పొడవపోగా దైవికంగా తప్పిపోయి చేతిచొక్కామీద జారిపోయిందట. అందులో ఒకగుమస్తా కాశీసాహెబని గుర్తించాడట.

★

సాయంత్రం 3 గం॥ లకు దాడివారివీధి వాస్తవ్యుడు దామా చెంచయ్య తనసామాను ఇరిడనేటికి తరలిద్దామని బండ్లుకేసుకపోయి సామాను దింపుతుండగా ఆబండ్లవాండ్లయిన కొత్తూరువాడ వాస్తవ్యుడు వాకాటి సున్నడిని బరిశతో పొట్టలో పొడిచారు. పేగులు బైటకొచ్చి అప్పుడే చనిపోయినాడు. మరొక కేమ్సుగార్డన్సు తలారి మోసెస్ అనే అతన్నిగూడా కత్తితో పొడిచారు, ప్రమాదంగా వేసింది. తలవల బంగారిగాడు అనే యానాదివాడు మాత్రం ప్రక్కదొడ్లలోకిదూకి తప్పించుకున్నాడు. కొద్దిదెబ్బలుమాత్రం.

ఈదామా చెంచయ్య ఆమధ్యంతా వరాయి పంచలు పాకిపాళె మొన్నమొన్నే భయందీసి దాడివారివీధిలో స్వంతయింట్లో చేరాడు. 14 ది రాత్రిగూడా తల్పులుకొట్టి, రాళ్లువేసి గల్భాచేసినందున సామానుతరలించివేసివెళ్దామనిప్రయత్నించేయగా ఆసామాను తోలకపోవడానికి వచ్చిన ఈకూలివాండ్లు యీగతిపట్టారు.

★

15 తేది ఉ॥ 10 గం॥ కు మైపాడుగేటువద్ద మహమ్మదీయుల యిండ్లు రెండు కాలినవి.

★

14, 15 తేదుల మొత్తం చావులు 5. ఇందులో మహమ్మదీయులు 3, హిందువులు 2.

వివరం.

హిందువులు:—

దాడివారివీధిలో పొడవబడ్డ వాకాటి సున్నడు.	1
ఖాజ్యకాల వీధిప్రక్క బజారులో ఇంట్లో గొంతుపిసికిచంపబడ్డ స్త్రీ	1
మొత్తం	2.

మహమ్మదీయులు:—

బజారులో పొడవబడ్డ రసూలు	1
తే 14 ది నవాపేట ఉత్సవగలాటాలో పొడవబడ్డ అబ్దుల్ ఖాదర్	1
ఏటికొడ్డున బోడిగాడి తోటవద్ద పొడవబడిన ఖాజామియ్యా—	1
మొత్తం	3.

★

14 తేది నవాపేట ఉత్సవాన్ని అడ్డగించి గలాటాచేసిన సందర్భంలో మహమ్మదీయులను 11 మందిని అరెస్టుచేశారు.

★

15 తేదిరాత్రి 8 గం॥ లకు రౌడీలు కొత్తహాలు సినిమా హాలుమీదబడి లోపల పరజాలు తగలపెట్టారని, ఒకదుకాణం తగులబెట్టారని, మరొకరిక్షాను కా...

(కొరవ 4-వ పేజీ 2-వ కాలంలో)

జమీన్ రైతు కేసు

కావలి డిప్టీ మేజిస్ట్రేటువారి తీర్పు వివరాలు.

ఇది పీనల్ కోడ్ 500 సెక్షన్ క్రింద కేసు. ఫిర్యాది వై. లక్ష్మీనారాయణరెడ్డి గూడూరు పంచాయతీబోర్డు ప్రెసిడెంటు. ముద్దయి నెల్లూరు వెంకట్రామానాయుడు, ప్రతి శుక్రవారము సాయంత్రము నెల్లూరులో ప్రచురింపబడే జమీన్ రైతుపత్రికకు ప్రింటరు, పబ్లిషరు, సంపాదకుడు. ముద్దయి అసత్యమును మాననష్టమునగు విషయమును "గూడూరు ప్రెసిడెంటును ఊడబెరికారు" అను శీర్షిక క్రింద ఎగ్జిబిట్ ఎ, 12-9-1941 7 పేజి, 3 కాలంలో లక్ష్మీనారాయణరెడ్డికి మానభంగం కలగడానికిగా కావలెనని ప్రచురించాడని, లోకల్ బోర్డు ఇన్స్పెక్టరువారు అధికార దుర్వినియోగం చేసినందుకు లక్ష్మీనారాయణరెడ్డిగారిని అధ్యక్షపదవి నుండి పూడబెరికారనీ, అధికారముపోయిన ఆ లక్ష్మీనారాయణరెడ్డిగారి సౌభాగ్యములు చూడవలెనని యీ వ్యాసంలోని విషయము.

తనతో సహా 4 మంది సాక్షులను విచారించారు. తన పదవి ఎందుకు పోయ్యింది అని నెల్లూరులోను, గూడూరులోను ప్రశ్నించినందున తనకు అగౌరవమును, మనస్సుకు చాలా కష్టమును కలిగిందని అంటాడు. వ్యాసంలో చెప్పినట్లు అతనిని ఉద్యోగమునుండి ఊడబెరకలేదు. రెండవసాక్షి రేబాల దశరధరామిరెడ్డి గారు తాను ఫిర్యాదితో 13-9-41 దిన జిల్లా బోర్డు ఆవరణంలో జమీన్ రైతులో చూచినప్పటినుండి ఫిర్యాదిని అధ్యక్షపదవినుండి ఊడబెరికినందుకు చింతించాననీ, అట్లాఎందుకు జరిగిందనీ, అడిగాననీ చెప్పాడు. మూడవసాక్షి కంచర్ల లక్ష్మీనరసింహులు శెట్టిగారు గూడూరులో గౌ॥ మేజిస్ట్రేటున్ను, కంట్రాక్టరున్ను; అతడు 14-9-41 దిన గూడూరులో ఫిర్యాదిని ఆ వ్యాసం ఎందుకు ప్రచురించారనీ, తనకు చాలా విచారం కలిగిందని అడిగాడు. 4వ సాక్షి వేలూరు వెంకటకృష్ణయ్య గూడూరులో గుడ్డల దుకాణందారుడు; అతడు 13-9-41 దిన ఆవ్యాసం చదివి ఆశ్చర్యపడ్డాడట. ఆవ్యాసాన్ని అందరూ చదివేటందుకుగా ఎవరో గోడమీద వ్రాసినట్లు చూచాననికూడా అంటాడు. 3, 4, సాక్షులు యీ పత్రికకు చందాదారులే. ఫిర్యాది 4 లేక 5 వత్సరాలుగా జమీన్ రైతుకు 5 నెలలకు ముందువరకూ చందాదారుడే.

ముద్దయి అంటాడు: జిల్లాబోర్డు మెంబరు మరుపూరు పిచ్చిరెడ్డి అనునతడు 12-9-41 ది ఉదయం చెప్పినవిషయం వాస్తవమని తలచి ఎట్టి దురుద్దేశమూ లేకుండా ప్రచురించితి ననియూ, ఫిర్యాదిని పూడబెరుకుట అబద్ధమని తెలియగనే, 19-9-41 తేది మరుసంచికలోనే పొరపాటునకు పశ్చాత్తాపము తెలిపితిననియును, 15-9-1941 దిన ఫిర్యాది గూడూరు జాయింటు మేజిస్ట్రేటుకోర్టులో దావావేసింది తనకు అప్పటికి తెలియదనియును అంటాడు. తాను 500 సెక్షను పీనల్ కోడ్ క్రింద నేరము చేయలేదని ముద్దాయి అంటూ, డిఫెన్సుకు ఇద్దరు సాక్షులను విచారించాడు.

ప్రధమసాక్షి, పూర్వపు జిల్లా పంచాయతీ ఆఫీసరు, పి. అప్పిరెడ్డి. అతను కొన్నికారణముల చేత, లోకలుబోర్డుల ఇన్స్పెక్టరు వారు ఫిర్యాది పంచాయతీబోర్డు వ్యవహారాలలో అతని పరిపాలనకు సంబంధించిన ఛార్జీలవల్ల ఎందుకు తీసివేయకూడదో కారణం తెలుపుమని నోటీసు పంపించాడనీ. ఫిర్యాదికి అట్టి అవకతవకలు ఇకముందు జరుగగూడదని హెచ్చరికయిస్తూ, అతనిని ఊడబెరికడం చాలించారనీ చెప్పాడు. డిఫెన్సు 2 సాక్షి జిల్లాబోర్డు మెంబరు. ముద్దయికి తప్పుసమాచారం ఇచ్చినవాడు. డి॥బో॥ ఆఫీసు సూపరెంటెండెంటు తనకు తప్పువార్త చెప్పెననియూ, తాను ముద్దయికి అది చెప్పినది నిజమనియూ అంగీకరించాడు.

డిఫెన్సు వకీలుగారు పొరపాటు జరిగిందనియునూ, పొరపాటు మరుసంచికలోనే సవరింపబడెననియూ, అందుకు పశ్చాత్తాపముకూడా ప్రకటింపబడెననియూ, Ex A. ప్రమాణవల్ల ఫిర్యాదికి ఎట్టి అపకారము జరుగలేదనియూ, ప్రజల అభిప్రాయంలో ఫిర్యాదికి మానభంగం కలిగినట్లు ప్రాసిక్యూషన్ నిరూపించలేదనియు వాదించిరి.

కక్షితోకూడా Ex A వ్యాసము చదివినపుడు ఫిర్యాదిని ప్రెసిడెంటు పదవినుండి పూడబెరికినట్లు చదివేవారికి నిష్కర్షగా అభిప్రాయం ఏర్పడుతుంది. వ్యాసం వ్రాసినట్లు ముద్దయి అంగీకరిస్తాడు. నిందారోపణ ప్రచురించేవాడు మాననష్టము కలిగించే నేరమునకు కారణభూతుడు కానవసరములేదు. ప్రచురించేవాడు అమ్మకిచ్చుటకు ముందే, యెంత వ్యవధిలేకున్నా, సత్యాసత్యములను విచారించుట అతని విధియై వున్నది.

ఫిర్యాదిపక్ష 2, 3, సాక్షులు వ్యాసము చదవగానే పూడబెరికినట్లు నమ్మిననూ, ఫిర్యాదిమీద వారికిగల గౌరవము కొంచముకూడ తగ్గలేదని అంగీకరించారు. ఈ పత్రికకు జిల్లాలో మంచి ప్రచారము వుందని స్పష్టమైనది. వ్యాసం చదివితే ముద్దయి తన అధికారములు దుర్వినియోగం చేసినందున లోకల్ బోర్డుల ఇన్స్పెక్టరు వారు అతనిని పూడబెరికినారని అర్ధమౌతూంది. ఫిర్యాది దుష్పరిపాలన చేసియుండునని అతనిమిత్రులు నమ్మకపోయినా, అతనిని ఉద్యోగపదవినుండి ఊడబెరికిను వార్త ఫలితముగా, ఫిర్యాది యొక్క ఉద్యోగవిషయంలో ప్రజలకు అతని తెలివితేటలు, నైతికస్వభావము నందును కొంత కొరతకనుపించక తప్పదు. ముద్దయి ఫిర్యాదికి మాననష్టము చేయతలచినాడా అని నిర్ణయము చేయనవసరంలేదు. తన వ్యాసం ప్రచురించినందున, ఫిర్యాదికి పంచాయతీ బోర్డు అధ్యక్షుండుగా మాననష్టం కలుగుతుందని ముద్దయికి తెలియకపోలేదు. పంచాయతీబోర్డు పరిపాలనమును గురించి కొన్నిలోపములున్నట్లు డిఫెన్సు ప్రధమసాక్షివల్ల తేలినది, E. A లో సూచించినట్లు ఫిర్యాదిని ఉద్యోగమునుండి తీసివేయుటకు చేయబడిన ఆలోచనలు బుజువుకాలేదు. గనుక ముద్దయి 500 సెక్షన్ C. P. C క్రింద నేరము చేసినట్లే నేను భావిస్తున్నాను. ముద్దయి మరుసంచికయందే తన పొరపాటును సవరించుకొని ప్రచురించి నందున తన పొరపాటుకు విచారము తెలిపినందునను, ఫిర్యాదికి కొంత మాననష్టంగా అపకారం జరిగిననూ, ముద్దయి నిజాయితీను అంగీకరించి అంతటితో విరమించుకొని [illegible] లన్నీ యోచిస్తే, ఈ కేసులో న్యాయం కలిగించడానికి నామకార్థంగా ఒక రూపాయి జుల్మానా విధిస్తే చాలునని తోస్తుంది. గనుక ముద్దయి రు 1-0-0 జుల్మానా చెల్లించవలెను.

(Sd) సుల్తాన్ మొహిదీన్.

6-4-42.

కర్నూలు వైస్ ప్రెసిడెంటు మల్లిరెడ్డిగారి స్టేటుమెంటు

వైస్ ప్రెసిడెంటు ఎలెక్షన్ విషయంలో ప్రకాశంపంతులు రు 2000 లు వసూలు చేసినట్లు చెప్పే విషయం అబద్ధం.

జమీన్ రైతుపత్రికా సంపాదకులకు:-

కర్నూలుజిల్లాబోర్డు వైస్ప్రెసిడెంటు సంపతి మల్లిరెడ్డి వ్రాయడమేమనగా:—

మహాశయా—

13-3-42 తేదీన జమీను రైతుపత్రికలో 8-వ పేజీలో కర్నూలు వైసుప్రెసిడెంటు శ్రీ పి. లక్ష్మీరెడ్డిగారు రాజీనామా యిచ్చినతర్వాత ఆ స్థానమున వైసుప్రెసిడెంటు పదవికి ప్రయత్నము చేసినవిషయంలో రు 2000/- ప్రకాశంగారు వసూలుచేసినట్లు చెప్పబడ్డట్లు వ్రాయబడియున్నది. యిది కేవలము అబద్ధము. వైసు ప్రెసిడెంటు యెన్నిక నేను వైసుప్రెసిడెంటుగా జిల్లాబోర్డు వారు యెన్నుకొన్నారు. గాని ప్రావిన్షియల్ కాంగ్రెసుకమిటీ ప్రెసిడెంటుగా ప్రకాశంగారు యెన్నుకొనలేదు. వారు వ్యక్తిగతముగా వారు యెన్నుకొనుటకు వారికి అధికారములేదు. అట్టి పనిజరిగినదని చెప్పేవారు వుండరు. చెప్పినను నమ్మేవారుండరు. అట్టి సందర్భములో మీరు మీ పత్రికలో వ్రాయుట అనుచితము. యీ స్టేటుమెంటు మీ పత్రికలో ప్రచురించుచు మీరు వ్రాసినదానిని ఉపసంహరించుకొనవలెనని కోరుతాను.

ఇట్లు

చిత్తగించవలెను,

సంపతి మల్లిరెడ్డి,

13—4—42.

★

పైవిషయాన్నిగూర్చి ప్రకాశంపంతులుగారు 31-3-42 తేది మాకు రిజిష్టరునోటీసు యివ్వడమూ, దానిమీద మా వకీలుద్వారా 6-4-42 తేది జవాబుపంపడము ఆవివరాలు గత 10-4-42 తేది జమీన్ రైతుపత్రికలో ప్రకటించియున్నాము.

మల్లిరెడ్డిగారు పైన ఉదహరించిన విషయము శ్రీ బి. గోపాలరెడ్డిగారు ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు కమిటీ, వర్కింగ్ కమిటీలకు పంపినతీర్మానముల యొక్క సారంగాని మాస్వంతఅభిప్రాయం గాదు. కావున ఆవివరాలుగలపత్రికలను మల్లిరెడ్డిగారికి తెలియుగలందులకు పంపుచున్నాము.

శ్రీ ప్రకాశంపంతులు, గోపాలరెడ్డిగార్ల మధ్య జనించిన ఈ పొరపొచ్చాలు ఆంధ్రదేశ ప్రతిష్టకు భంగకరములు గానున్నవి. కావున ఈ యిరువురిమధ్య సామరస్యమును కలిగించుటకు ఇతరులకంటే మల్లిరెడ్డిగారు సమర్ధులని నమ్ముచున్నాము. కావున రెడ్డిగారు జరిగిపోయిన విషయాలను గూర్చి త్రవ్వుకోక తమశక్తిని సమైక్యతకు వినియోగింతురని మా ఆశయము.

—సంపాదకుడు.

మే 1 తేదీ.

మే 1 తేది అంతర్జాతీయ కార్మిక జనోత్సవముగనుక, బెజవాడ ప్రెస్ వర్కర్ల యూనియన్ వారుకూడా ఈదినమును జరుపవలయుననియు, ఇతర కార్మికసంఘములు వారి కార్యక్రమంలో కలిసి నిర్వహిస్తే బాగుంటుందనీ యూనియన్ కార్యదర్శిగారు ప్రచురించుచున్నారు.

జమీన్ రైతు పత్రిక


సంవత్సరం చందా రు 4-0-0

అర్ధ సంవత్సరానికి 2-4-0

విశ్వనాధనేత్రాంజనం


కంటిపొరలు, పుక్కిళ్లు, దుర్మాంసము మొదలగు సమస్త కంటివ్యాధులను ఆపరేషన్ లేకయే అతిత్వరలో కుదుర్చును. వెల 15 గ్రెం. సీ. 1-0-0 ముందుగా పంపువారికి పోస్టేజి ఉచితము.

విశ్వనాధ ఆయుర్వేద వైద్యశాల, ఒంగోలు.



ఒకసారి "వెల్ కమ్ బీడీ" త్రాగిచూచిన దాని సువాసన, శ్రేష్టత మీకు తెలియగలదు_

TRADE MARK REGISTERED



PROP:- P. P. REDDY.

గాంధి రైస్ స్టోర్సు,

అత్తిఠోట అగ్రహారం నెల్లూరు

[illegible]

చర్మరక్షక

సమస్త చర్మవ్యాధులకు వాడుడు.

చర్మరక్షకడిపో,

కామాక్షినగరము - నెల్లూరు.

నమ్మకమయిన నగలవర్తకులు

గుండాల పేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.

మాకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. దయచేసి ఆర్డరుయిస్తే తం టాసేని యివ్వబడును.

దేవత

—టి. వి. ఆదినారాయణ బి. ఏ.,

[గతసంచిక తరువాయి]

పెండ్లిచేసుకొని ఆవతల యిష్టమొచ్చినట్లు ప్రవర్తిస్తే వాళ్లు పతివ్రతలూనూ, కాకముందు కాస్త యిట్లా పొరపాటుపడితే వీళ్లు రంకుముండలూనా? అని కొందరనవచ్చు. తప్పు, తప్పే—పెళ్ళైనతర్వాతైనా ఒకటే, కాకముందైనా ఒకటే. ఒకరైనా ఒకటే. పదిమంది అయినా ఒకటే. వాడు కాపీకొట్టాడే వాణ్ణి పట్టుకోలేదే. నన్నేనా ఎంతసేపూ అని అంటే పూరుక్కుంటారా? వీడుచిక్కాడు వాడు చిక్క లేదు—

ఇంకోవాదం.

ఒకసారంటే ఎట్లాగో అయిపోయింది.తర్వాతైనా ఆమె అతన్నే నమ్ముకొని, అతన్నే పెండ్లి చేసుకోవాలెనని ఉన్నిందే; ఆమె దేవతగదా అంటారేమో. అంతకన్నా చెడిపోలేదు గనుక ఆమె దేవతేనంటే ఎట్లా ఒప్పుకుంటారు. అంతకన్నా చెడిపోవడమంటే? ఈ గర్భం ఎట్లాగో కప్పిపెట్టి, కన్నతర్వాత ఏ భ్రూణహత్యో చేసి, అదీ మరుగుపరచి, ఇంకోణ్ణి పెళ్లి చేసుకోడానికి ఆమె ప్రయత్నించడమా? అంత విడిచిందిగాదులెండి. అందుకు నేనూ ఒప్పుకుంటాను. అంత విడిచిందిగాదు గనుక పరవాలేదు, దేవతే నంటే? ఊహు

ఇంకోవాదం.

అసలు పెండ్లనేదెందుకూ? ఎట్లాగో అట్లా ఒక స్త్రీ ఒక పురుషుడు కూడా వుండడమే కదా ప్రధానంఅంటారు. కాని ఆమాట చెల్లుతుందా? సమాజవ్యాపారమైన ఈ స్త్రీపురుష సంబంధానికి వివాహకర్మను శాసించారు. దీన్ని అతిక్రమించడానికి లేదన్నారు. పోనీ మనకువివాహమెందుకు, మన పవిత్రహృదయాలే మనకు చాలవా అని లక్ష్మీ వేణులు వివాహాన్నేమన్నా తిరస్కరించారా? లేదే వివాహమేమో కావల్సిందే, దానికి కావలసిన నిలుపు, నిబ్బరాలూ, నీతి నియమాలూ అక్కరలేదు.

నిలుపు నిదానంవుండి, పెండ్లి చేసుకొని ఆ తర్వాత కాపురంచేస్తే భార్యాభర్తలంటారు. ఇవేవీ లేకుండా చేరితే, రంకువాళ్ళంటారు.ఇంతే భేదం. ఏది ముందు, ఏది వెనుక. ఇక్కడముందుగా పెళ్ళిమాటాలేదు, పెట్టిపెళ్ళిలూలేదు.అంతా అయింతర్వాత పెళ్ళిమాటన్నా ప్రస్తావన. యింకో యిద్దరుబిడ్డలను కన్నతర్వాత పెళ్లి చేసుకో కూడదూ, దానికి తొందరేం. అసలుఇంకోసంగతి పోనీ ప్రేమించుకొని పేమన్నా ఈపని జరిగిందా అంటే అదీలేదు! పిట్టపిడుగున జరిగింది. పరస్పర ప్రేమైనా ఉండిఉంటే కొంత శాంతవ్యంగా ఉండేది. ఇంగ్లండునుంచి వచ్చి, ఒక్కసారిగా విరగబడ్డాడు. మంచి రసికుడు! వివాహమనింది, పుట్టేపిల్లలు అమ్మ అబ్బ పేర్లుచెప్పుకోడానికి. అది ఎప్పుడు చేసుకుంటేనేం అనిఅంటే ఎట్లా? అంతవరదాకా ఈపిల్లలకు అబ్బ ఎవరు? కామాంధతచేత కన్నగానక ప్రవర్తించినా ఆ తరువాతన్నా వివాహానికి పాత్రులైనారే, యీ పిల్లలన్నిబట్టి తెలుసుకోవచ్చు వివాహం యొక్క ఆవశ్యకత, ఉత్కృష్టత.

మనుష్యుడు సంఘానికి చెందినవాడు గనుక ఆ సంఘానికి తనఉద్దేశ్యం వెల్లడిపరచి సంఘంయొక్క అంగీకారంతో తామొకరివద్దన్న పెండ్లాడాలె. సంఘంయొక్క అంగీకారం పొందనవసరంలేదు, మా యిష్టమొచ్చినట్లు మేము ప్రవర్తిస్తాము అని అనడానికి వీల్లేదు. అప్పుడు సంఘ బహిష్కృతులౌతారు. సంఘసాహాయ్యం లేకుండా ఈదంపతులు ఏం చేయగలరు. మనిషికి సుద్దలెందుకో, స్త్రీపురుషసంబంధానికి వివాహమూ అందుకే. పశుప్రాయులైతేనే తప్ప వీటిని విసర్జింపరు.

అన్నిటికన్నా తమాషా ఏమవాదం ఇంకొకటుంది. "దేవత" అని పేరుపెట్టారని నీవింత వాదిక పెరుక్కుంటున్నావు. అదిఏదో ఒకపేరు. కథలో ఎవరో ఆమెను దేవతఅన్నారు. దాంతో "దేవత" అనేపేరు కథకు పెట్టుకున్నారు. "వందేమాతరం" అనగానే "వందేమాతర"మైందా. ఆమె నిప్పువంటిదనగానే నిప్పయిందా? అని అంటారేమో! ఆమె దేవతకాదు మనిషేనంటే నేనేమీ అనను. నావాదం మీరుఒప్పుకున్నట్టే "వందేమాతరం" అని కాని కథనొకదాన్ని, దేవతఅని బూతుకథనొకదాన్ని, చూపిస్తే తగువుతానని లౌక్యులివారివలె "బూతుఖానా" అని మంచి కథనొకదాన్ని సృష్టిస్తే ఎవ్వరూ ఏమనరు. అసలు పాపం, పులినిచూచి నక్క వాతపెట్టుకున్నట్టు, హాలీవుడ్ వార్ని చూచి మనవారీపేర్లుపెట్టడం నేర్చుకున్నారు. హాలీవుడ్ లో పిక్చరు అయిందాకా పేరలేకుండా ఉంటుంది. అప్పుడు కథలో ఒక అద్భుత సన్నివేశాన్ని అనుసరించి ఒకపేరుపెడ్తారు. ఇది నిజంగా ఒక అదిర్యకళామాత్రం. పేరును బట్టి కథను సమర్థించక, కథను నిరాఘాటంగా సాగించి, అఖరున ఏదో ఒక సన్నిహితమైన పేరు పెట్టుకొంటే అద్భుతపాత్రపోషణ, రసపోషణ, గలిగి కథ చక్కద్విదీగా ఉంటుంది. అట్లాకాక, కాని ఆమెను దేవతను చెయ్యాల్సని ఎంత సతపోరినా అది కనుబడుతూనేఉంటుంది. "దేవత" అని పేరుపెడదామనే మొదట్నుంచీ అనుకొని అందుకు తగినట్లుగా ఆమెను దేవతనుచేస్తూనే కథను నడిపించారుగాని, అఖరున ఎవరో మాట వరసగా అన్నమాటనుబట్టి కథను నామకరణం చేసినట్టులేదు. బిడ్డ పుట్టింతర్వాత పేరుపెట్టుకుంటూరుగాని, పుట్టకముందునుంచే ఏంపేరు పెడదామనా? ఇదీ మనకు హాలీవుడ్ వారికీ వున్నభేదం. వాదాలన్నింటిలో ఇదీ ఒకటిగా చేసి సూచించాను నిజంగా వాహినివారిదిధంగా సంకల్పించి ఉండరు. నిజంగా లక్ష్మిని దేవతను చెయ్యాల్సనే పూనుకొన్నారు. కాని చేతకాలేదు.

"సరే పోనియ్యి, ఆమె దేవతకాదు కథ చాలా Human గా (స్వాభావికంగానూ,మానవ సహజంగానూ) ఉందంటావా లేదా? అని అడుగుతారేమో-అది వేరేమాట. ఏకో దేవత కథంటే చూడలోయివాంగాని పంచెడిపోయిన దని లేనిదానికథ చూచేదేమిటి. ఒక సామాన్య స్త్రీకొరకు మహారాజాధిరాజు ఎడ్వర్డు VIII అఖండసామ్రాజ్యం పోగొట్టుకున్నాడంటే అందులో ఒక ప్రచండమైన డ్రామావుంది. అందుకనే నాయకా నాయికలు ధీరోదాత్తులుండాల్సన్నారు. సాంఘికాల్లో అట్లాంటివాళ్ళక్కరలేకపోయినా, ఇంకోవిధంగానైనా ఔన్నత్యం కావల్సొస్తుంటుంది. వేణు చాలా Human గా ప్రవర్తించాడంటే, ప్రవర్తించి వుండొచ్చు. డబ్బు యిచ్చిచూచి అందుకు ఒంగిపోనక్కర్లేదుంది, లేకుంటే, నీతానో మహో అనిఅనకుండా, పశ్చాత్తాపపడి ఆమెనే పెళ్ళాడాడు. కాని, దానిక్కూడా ఆవిమల నహయానికి లేదిపోకపోతే, తెలిసేది ఆయనబరుకు. వేణుస్వభావంలో అంతటి ఔదార్యం, త్యాగంలేవు. పశ్చాత్తాపం వున్నదిగాని, అది యితన్ని బుజామార్గానికి మరల్చగలిగినంత బలీయమైనదికాదు. లక్ష్మిస్వభావంలో కూడా లేదు ఈదార్ఢ్యం. చెన్నకృతో పెళ్ళికుదిరేటప్పటికి చెప్పకతప్పింకాదు. అందుకని చెప్పింది. లేకుంటే, పరువుగల ఆడదైతే, ఏమొహం పెట్టుకొని అబ్బాగ్గరకొస్తుంది. వేణుప్రవర్తనకు గుండె లవిసిపోయి ఏబావో, గుంటో, చూచుకునేది. ఆ తెల్లవారుఝామున్నే, దేవుడిముందర పోవడానికే జంకనిది, అబ్బదగ్గరకు రావడానికి జంకు ఉందా? ఎట్లాగో ఆతాగుబోతువాడిని మన్నపురుడుబోసుకుందామని వచ్చినమనిషేగా. కాని, యిక్కడ ఆఎత్తుపాగలేదు. అందుకని యిల్లువదిలి పోవలసి వచ్చింది. (మిగతా మరుసంచికలో)

—

కందకాలు:

బాంబు ప్రమాదములనుండి రక్షించుకొనుటకు కందకాలు త్రవ్వుకొన నిచ్ఛగించువారు నెల్లూరు మున్సిపల్ కమీషనరువద్ద ప్లానులు దొరుకును. వెళ్లి తెలుసుకోవచ్చును.



ప్రతిభావారి పార్వతీకల్యాణం.

మూలవ్యాధులు భగందరాల స్పెషలిస్టు

అన్నిరకాల మూలవ్యాధులు, భగందరాలు, ఎన్నిసంవత్సరాలనుండి ఉన్నాసరే, ఏలాటి పరిస్థితుల్లో ఉన్నాసరే, ఆపరేషన్ లేకుండా 15 రోజులలో గ్యారంటీగా నెమ్మదిచేయబడును. నేను నెలకొకసారిమాత్రమే నెల్లూరులో ఉందును. తర్వాత నా పన్నెండు అడ్రసు గుర్తు స్థాపు (డిస్పెన్సరీ) చేరును.

డాక్టరు ధనంజయనాయుడు,

81 శిఖరంవారివీధి, పోస్టాఫీసుప్రక్క, నెల్లూరు.

నీ పాట

—ధరణికోట శ్రీరాం.

ఆకాశ పలకంగ
అనూర్యు లోలంగ
అందెండు జారుగా
అనన సరికించి
రాగరాగము లొప్పు
గా పూల వృష్టి.

ఎవరు మీటారు!
ఎవరు కదిపారు!
సర్వమానవ హృదయా
సంతోష వీణ!
ఎవరు కూర్చారు!
ఎవరు రాల్చారు
పంచవన్నెల పొంగు
లుడికెడి గీతి!

నీరాగములు పెర్గి
నీగీతమురయింప
రాకపితలపాళ్ళి
తెల్లబోయింది
ఈ వైతిరిలో చిన్ని
వన్నెపూపై వెలిసితే
చాలునంది!

నీవీణలో నొక్క
తంత్రినై నేవలసి,
నీమీటుకే నలరి
కలపికే, చాలదా
నీ రాగ డిల్లులో
నీ పాట ధాటిలో
నా హృదయ ప్రళయ!

—

నెల్లూరు మునిసిపాలిటీ

నెల్లూరు మునసిపల్ స్పెషల్ మీటింగ్ 14 తేది ఉ॥ ఆఫీసులో జరిగింది. మునిసిపల్ సిబ్బందికి లారీ తమకు కావలెనని గవర్నమెంటువారు కోరినమేరకు నెల్లూరులో వాతగలాటాలున్నవనీ, కొంపలు తగులుకోడం ఇచట విశేషమనీ, అందుచేత లారీ ఇచ్చుటకు వీలులేదని తీర్మానం ప్యాసుచేశారు. అన్న దేవుల రామిరెడ్డిగారు మాత్రం ఈతీర్మానాన్ని ఎదిరించారు. శత్రువిమానదాడుల భయంగా వుండగనుక, శత్రువిమానముల రాకను హెచ్చరించే సైరన్ నొకదానిని కొనవలసినట్లునూ, ప్రజారక్షణకొరకు అచటచట కందకాలు త్రవ్వించుటకు రు 500 లు ఖర్చుపెట్ట వలసినట్లు తీర్మానించబడింది. —రు. కే.

—

యుద్ధ అపాయ భీమా ఆర్డినెన్సు సవరణ

ఇండియా ప్రభుత్వమువారు యుద్ధ అపాయములకు భీమా ఆర్డినెన్సు సవరిస్తూ, శత్రువులు ప్రకటించకుండా నందువ్యక్తికముతో ప్రభుత్వంవారి ఉత్తర్వు ననుసరించి, జరుపబడే సర్వక్షేత్ర విధానంవల్ల కలిగే నష్టానికికూడా యీ భీమా వర్తించునట్లు సవరింపబడినది.

—

బంగారు వరహాలు

సీతా రామ లక్ష్మణ ముద్రలుగల బంగారు వరహాలు పత్తికొండ తాలూకా రొడపల్లిగ్రామంలోని ఒకరైతు పొలం పని చేయుచుండగా దొరికితే ప్రభుత్వమువారు స్వాధీన పరచుకొన్నారు.

—

చందాదారులకు

మా చందాదారులు మాతో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపునప్పుడు తమ చందా నెంబరు తెలిపినచో వెంటనే జవాబు ఇచ్చుటకు వీలుగా వుంటుంది.

—మేనేజరు.

జమీన్ రైతు

17-4-1942

అపాయము!!

సింహళము మీదను, ఆంధ్రదేశము మీదను బాంబులు విసరడమట్లుండగా, బంగాళా ఖాతములో శత్రువుల నౌకాబలము విచ్చలవిడిగా తిరుగాడుచున్నదనిస్పష్టమైనది. మనవారి హెర్మీస్ వంటివిమానవాహక నౌకయు, డార్సెట్ షైర్, కార్న్‌వాల్ వంటి క్రూయిజర్లు పోవడంగాకుండా అనేక వర్తకనావలు, జపాను నౌకాదాడికిబలియైనట్లు తేలింది. జపానువాడివిక నీసము మూడుబలీయమైనయుద్ధనావలు, అయిదువిమానవాహకనావలు, అనేక క్రూయిజరులు, యీప్రాంత్యంలో చేరుకొని మిత్రవర్గమునకు తీరని అపాయమును కల్గించు చున్నవని చర్చిల్ మహామంత్రిగారే పార్లమెంటు సభయందు అంగీకరించారు.

సింహళద్వీపాక్రమణము శత్రుసంకల్పము కావచ్చు! తద్వారా మిత్రమండలి సంచలనమునకు ప్రతిబంధకము కల్పించుటో, మధ్యప్రాచ్యముల నైరుతియాశకు సంకల్పించిన అక్షరాజ్య సహాకారమునకో, ఎటులైనను, వారికి సింహళము నాక్రమించుట వూహాగా వుండవచ్చును.

ఈయందుకున్న సన్నాహముల మూలమున సింహళము నాక్రమించుట దుస్తరము. గనుక సింహళమును కబళించుటకుగల మార్గ మింకొకటికలదు. ఇండియాతూర్పుతీరము విశాలమై, కడుదూరమైయున్నది. యింతటి బహుదూర తీరములో ఎటనేని, సైన్యములను దింపుటకు జపాను ప్రయత్నించుటసహజము. భారతీయులెంతమాత్రము విదేశీయబలములను ఎదుర్కొనుటకు తయారైయుండిరో, వారికిగల ఆయుధమెట్టివో కాలమే నిర్ణయింపగలదు. మన హృదయంజపానుకు ద్వేషమైయుండుటస్పష్టమే. అపాయ మేదిశయందున్నదో, విషమపరిస్థితులందు జనసామాన్యము చేయవలసిన ధర్మము లేవో, మొదలగు వివరములుమాత్రం ప్రజలకు చెప్పి వారునడుచుకొనవలసిన విధులను చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వముపైనున్నది.

ఈ నెల్లూరుమండల సముద్రతీరము అతిదీర్ఘమైనది-అపాయముకలుగగల ప్రదేశము లెన్నియో యీ తీరమునందుగలవు, మద్రాసున కతిదూరమునందుండుటచేత మరింతప్రమాదకరము కూడాను.

అపాయ జనకమైన యిన్ని కారణములుగల నెల్లూరుమండల ప్రజలకు నిజపరిస్థితులు తెల్పి ఏ.ఆర్.పి. ఏర్పాట్లు చేయుట ప్రభుత్వధర్మం.

నెల్లూరు గలాటాలు.

(మొదటిపేజీ కొరవ)

లో తోశారని, 8 బెంచీలు తీసుకపోయి పర్వేపల్లికాల్వలో పారేశారనీ, వాచ్ మెన్ ఆర్యాండార్‌ను కట్టివేశారనీ, యీవారి కత్తిపోలుగాలిలో గొట్టారనీ వార్త. తర్వాత ప్రొప్రయిటరు, పోలీసులుఇచ్చి మంటలు ఆర్పారట.

16 తేది.

16 తేది సా॥ 5½ గం॥కు నవలాక్ తోటల్లో వుండే ఒకమహమ్మదీయుని యింటిమీదికి దొమ్మిగా చాలామంది హిందువులుపోయి వెయ్యిరూపాయలు అడిగినట్లున్నూ, మూడురూపాయలు మాత్రం ఇవ్వగా వదలిపెట్టి వస్తున్నట్లున్నూ, దారిలో నవాబీట సబ్ యిన్‌స్పెక్టరు రిజర్వుతో పోతూ యీగుంపునుజూచి తన రివాల్వరుతో పైకికాల్చినట్లున్నూ గుంపు చెదరిపోయినట్లున్నూ తర్వాత కలెక్టరు, సూపరింటు వగైరాలుకూడ వచ్చారనీ తెలుస్తున్నది. సమగ్రమైన వివరం తెలియలేదు. ఎవరికి దెబ్బలులేవు.

*

కొత్తహాలు పరజాలు వగైరాలు కాల్చిన సందర్భంలో ఆరవభూమి రమణారెడ్డి, పెలిగండ్ల లక్ష్మయ్యగాడు అనువారలను అరెస్టుచేసిరి.

సింగరాయకొండలో 10 రూపాయలనోటు దొరికింది

9 తేది సింగరాయకొండ పోలీసుస్టేషను యెదుట పండ్లఅంగడివద్ద నాకు పదిరూపాయల నోటు దొరికింది. దాన్ని ఆ పోలీసుస్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టరు వశంగా ఇచ్చాను. ఆనోటు పోగొట్టుకొన్నవారు వారివద్దనుండి తీసుకోవచ్చును.

మద్దాళి కృష్ణయ్య,
టీచరు.

ఆలజడి సమయములందు, అరాచకములు కలుగకుండా, దొమ్మిలుగానీ, దోపిడ్లుగానీ జరుగకుండా, అంతఃకలహముల కవకాశమియ్యకుండా, తగిన బందోబస్తు చేసుకొనుటకు అనధికార సంఘములు ప్రస్థుత పరిస్థితులందత్యవసరములు. బాధ్యతగల ప్రతిపౌరుడును సంఘరక్షణకుసోదరసహాయమునకునడుముకట్టవలసివుండును. పేదసాదలకుఅండయై గంజో, అంబలో పోసి, సంరక్షింపవలసిన ప్రచండ బాధ్యత ధనవంతులు తమదని యెరుంగవలసిన తరుణమిది. సంక్షోభముగానీ, విప్లవముగానీ, తలయెత్తకుండు విధముల యెప్పుడూ కడుపులో కనులుంచుకొని మెలగవలసిన తరుణమిది. లాటస్యము, నిర్లక్ష్యము, స్వోదరపోషణము, కుచ్ఛితము మొదలగు తత్వములు ప్రాణకంటకములు కాగూడవు.

కావున దొరతనమువారును, ప్రజానాయకులును కలియబలుకుకొని, ఒకమాటమీదనిలువబడవలయును. జిల్లా కలెక్టరుగారు వెంటనే ఉన్నతోద్యోగులను, అనధికార నాయకులను, సమావేశపరచి, తమచేతగల సహాయమును ప్రజా నాయకులనుండి వలసినసహాయమును కలియ దీసుకొని, జనబాహుళ్యమునకు సంక్షోభము కలుగకుండ తగిన ఉపాయములకు వెంటనే ఉపక్రమింతురుగాక. ఇరుపక్షముల వారి కార్యక్రమణికలను విరివిగ ప్రజలకెరుక పరచి, ప్రజాహృదయములగల ఆందోళనమును శాంతిపరతురుగాక.

నెల్లూరు ముచ్చట్లు

—విమర్శకుడు.

హిందూ, మహమ్మదీయులకు:

యుద్ధం మన నెత్తిమీద కొచ్చినప్పటికూడ మనం తెలుసుకోలేక మతకలహాల్లోమునిగి గుడ్డివాళ్ళలాగా సంచరిస్తున్నాం.

హిందూ భ్రాతలారా! నెల్లూరుకేదైనా ప్రమాదం వస్తుందంటే యిళ్లువాకిళ్ళు వదలిపెట్టి ధనవంతులైన హిందువులు వెళ్తారుగదా! అప్పుడు మనయిండ్లు దాడివారివీధి మాదిరే లూటీలు జరగవా?

మహమ్మదీయులారా! ఒకవేళ నెల్లూరుకేమైనా ప్రమాదంవచ్చి ఖాళీచేయవలసివస్తే మీరు పల్లెల్లోకి ఈమతద్వేష విషంతో ఎట్లాపోతారు? ఆనాడు యెంతఘోరంగా వుంటుందో వూహించండి.

ఈ రెండు ప్రమాదాలకు యిరుమతాలవారు వూహించారంటే వెంటనే ఆపద్ధర్మంగానైనా రాజీపడి సమిష్టి కార్యకలాపానికి తిరుగుతారు.

వెంటనే యిరుపక్ష పెద్దలు ఒకచోట తలకాయలు బట్టుకొని ఆలోచించండి మహాప్రభో!!

ముసలి పెండ్లి:

సీ॥ లక్షలాది గడించియు ఒకమనూడ
దాన ధర్మాల చేర వృథా వ్యయంబు
చేసి స్వర్గంపు పిచ్చికై ఆశ పడక
ఇహమునందునే సౌఖ్యంబు లిహ రహానలు
లనుభవించి గతించిన అపర కర్ణు
డనగ ప్రఖ్యాతి గన్నట్టి అమర యశుడు
సిద్ధవరపాన్వయుండును ప్రసిద్ధగుణుడు
రామలింగారెడ్డి జన్మచే రహినిగన్న
భువిని మాచర్ల పాళెమన్ పుణ్యభూమి
గలదు నెల్లూరునకు తూర్పుగాను వందు—

పాపిరెడ్డి రాఘవరెడ్డిగారను డెబ్బయి సంవత్సరాల వయోవృద్ధుడను బాలుండు, చతుర్విధ పురుషార్థములలో చేరిన కామోప భోగమునకై కుమారుని తోటి వైరుధ్యము చెల్లించుకొను తలంపున వేళ్లపాలెపు వెంకయ్య చెల్లెలను పద్మమ్మను సంవత్సరాలు పదమూడు నిండని ఒక వృద్ధాంగనను 11 తేదిరాత్రి ధర్మవరము రామకృష్ణాచార్యులవారు చిత్రవల్లీయుంలో చేర్కొన్నట్లు నిశిథలగ్నమున ప్రజాభ్యుదయార్థం వివాహం జాడినటువంటి వాడాయెను.

ఇతి దేశద్రోహ పురాణాంతర్గతి, సంఘవివాదాధ్యాయః చతుర్థసర్గః

మందిపాటికేసు:

మందిపాటి సుబ్బరామిరెడ్డిగారి జామీను పిటీషన్ వాయిదా 14 తేది హైకోర్టులో వుండెను. 13 తేదినే హైకోర్టుమూసిరి. సెలవుల కోర్టు కోయంబత్తూరులో 28 తేది ప్రారంభింతురు. ఈ పిటీషను ఆరోజు వస్తుందట.

ఇప్పుడైనా దైవబలాన్ని కూర్చి మేము చెప్పిన మాట వప్పుకుంటారా?

అల్లూరుబోర్డు:

బల్గేరియా మంత్రివర్గంలో మార్పు, ఫ్రెంచి మంత్రివర్గంలో మార్పులేగాక అల్లూరు బోర్డు మెంబర్లు 11 లో 8 మంది ఒక్కుమ్మడి రాజీనామా పెట్టారని అమెరికా ఆందోళన పడుతున్నది.

ఉరిశిక్ష:

పద్మనాభుని సత్రంలో తే 7-10-41 దిన కోటమ్మ అను స్త్రీని చంపినాడన్న కేసులో నెల్లూరుజడ్జి 14 తేది తీర్పుచెప్పుచూ వెంకయ్య అను ముద్దాయికి ఉరిశిక్ష విధించిరి.

నెల్లూరులో విమానదాడి జాగ్రతలు

విమానదాడి ఏదైనా జరిగేయెడల టప్పుడే ప్రజలకంతా తెలియడానికి నగారాలు, పెద్దగంటలు, వాయించడానికి ఏర్పాట్లు జరుగుతున్నట్లు అనధికారవార్త.

★

విమానదాడి హెచ్చరికలు జరిగినతర్వాత, నిజంగా దాడులు జరిగితేనే గవర్నమెంటువారి ప్రకటన వుంటుంది. లేకపోతే వుండదు.

★

దీపాల నిర్బంధము

నెల్లూరుజిల్లా అంతటా పూర్తిగా దీపాలనిర్బంధం ఈనెల 13 దినుండి అమలు జరుపాలని జిల్లా మేజిస్ట్రేటుగారు ప్రకటించారు.

ఈనిబంధనల ప్రకారం యిండ్లలోని దీపాల వెల్తురు బయటికి కనబడకూడదు. అలంకారాలకు గానీ, అడ్వర్టయిజ్‌మెంటుకుగానీ, యింటికి వెలుపల ఏలాటి దీపాలు వుంచకూడదు. దీపాల వెలుతురు కిరణాలు క్రిందికి పారవలసివుంటుంది. టార్చిలైట్లుమూతలు అంగుళం మించకుండ కప్పవలెను. చుట్టుప్రక్కల తెల్లని, గోధుమరంగు గోడలమీద వెల్తురు పడకూడదు. అవసరమైతే ఆగోడలకు నల్లరంగు వెయ్యవలెను; లేకుంటే దీపాలే ఆర్పవలెను. ఏబండ్లుగానీ రాత్రివేళ 20 మైళ్లవేగం మించిపోగూడదు. చేతిలాందరు, మైనపువత్తి దీపముకంటె యెక్కువ వెల్తురుగల దీపములు వీధులలోకి తేకూడదు. ఈవుత్తరువుతో నెల్లూరు రాత్రిపూట చీకటికోణమైనది.

●

విమానదాడి సమయములలో యీక్రింది విషయములు ముఖ్యముగా గమనించవలయునని కలెక్టరుగారు ప్రకటించి యున్నారు.

రక్షణకు ఇండ్లలోనికి పోవలయును. ఇండ్లలో రక్షణపొందే వారికంటే యిండ్ల వెలుపల నుండువారు యెక్కువగా చనిపోవుచున్నారు. గాజు తలుపుగల కిటికీలు తెరచియుంచవలెను. గాజువస్తువులకు దూరముగా నుండవలెను. బాంబు ప్రేలినప్పుడు గాజుముక్కలుగా ప్రేలి, అవి గాలిలో ఎగిరి ఎక్కువ ప్రమాదము కలుగజేయును. తెరచియుండు తలుపులు, కిటికీలు వగైరా ద్వారములకు దూరముగా నుండవలెను. ఏలనన సదరు ద్వారములగుండా బాంబు ప్రేలినప్పుడు వాట్లలోవుండే యినుపముక్కలు మొనతేలినవి (splinters) లోనికి వచ్చి అపాయము కలుగజేయును. వీధులలోని ప్రయాణీకులకు మీయిండ్లలో రక్షణయివ్వవలెను. వెలుతురు నిబంధనల గమనింపుడు. మీ అజాగ్రత్త వలన మీకు, ఇతరులకు, ప్రాణహాని కలుగునని జ్ఞాపకముంచుకొనుడు. ఏ గృహములోను రక్షణ తీసుకొనుటకు వీలులేని సందర్భములలో దగ్గరవుండే మిట్టని చేలకై బోర్లగా రొమ్ము భూమిమీద ఆనకుండా మోచేతులకై ఆనుకొని పరుండవలెను. కలవరము లేకుండా నెమ్మదిగా నుండవలెను.

వచ్చేయు టీచరు.

హెడ్‌మాస్టరుగారూ! "నోటిమాటం గంజి పెడనూట" అన్నట్లు నీ మందులసంచి ప్రభావంతో మన స్పర్థలు కలిగించి మా..లుకు వచ్చేవారిని నాయింటికి రావద్దు అనిమాట్లాడతౌవటనే, మ్యాలుఆవరణంలో కాపురం ఉన్నంత మాత్రాన అది నీయిల్లయిపోతుందా? అబ్బాయీ! ఇకనైనా లోకికాన్ని నేర్చుకోవయ్యా!

—ఒక విలేకరి.

మద్రాసు స్థితిగతులు

మద్రాసు, యుద్ధఅపాయంలో వుందిఅని గవర్నమెంటు ప్రకటించినరోజునుండీ మద్రాసు ఖాళీ కౌతూంది. రైల్వేశాఖవారు సామాన్య రైళ్లను ఎక్కువపెట్టెలు తగిలిస్తూ, స్పెషల్ రైళ్లుకూడా వేస్తున్నారు. సెంట్రల్ లో ఇంకొక స్టేషన్ మూసరుపెంటెంటుకూడా పని చేస్తున్నారు. సందర్భములు విసిమిస్తే, బేసిన్ బ్రిడ్జి, వాకల్‌పేట, తండియార్పేట, కొరుకుపేట, పెరంబూరుస్టేషనులు మూసివేస్తారు. సెంట్రల్ నుంచీ, రాయపురంనుంచీ స్పెషల్ బండ్లు బయలు దేరును. మద్రాసునుండి ఉత్తరంవచ్చే రస్తాలు కూడా మూయబడి, టంకరోడ్డుమాత్రం తెరచి ఉంచబడును.

మద్రాసులోని హోటళ్లు చాలా మూయబడి నందున ప్రభుత్వంవారు యజమానులను ఖాళీ చెయ్యవద్దంటూ, పాత్రసామానులు దాటించరాదని శాసించారు. ప్రభుత్వంవారే హోటళ్లు పెట్టి ఆహారసౌకర్యాలకు చిక్కులేకుండా చేస్తున్నారు. బీదలైనవారికినీ, దగ్గర బంధువులులేని వారికిని సౌకర్యములు కలుగజేయుటకొరకు నందివరము, నందంబాకం, పెరియపాళెం, అత్తూరు, వెంగత్తూరు, తురకపాళెం గ్రామాలలో వసతులు కల్పించారు. రైల్వేవసతులు కల్పించి, ఉచిత ప్రయాణం ఏర్పాటుచేశారు. ఆయా గ్రామాల లో ప్రజలకు వసతిగృహములు, ఆరోగ్యసౌకర్యము, ఔషధసహాయముకూడా కల్పించారు. మదరాసు నిర్మానుష్యంగా వుంది.

ఆఫీసులు మార్పు

మద్రాసు హైకోర్టును తే 13 దిన మూసివేశారు. శెలవులకోర్టు కోయంబుత్తూరుకుమార్చారు. 28 తేదినుండి అక్కడ పని జరుగుతుంది. ఆంధ్రవిశ్వవిద్యాలయ కేంద్రం విశాఖనుంచి, గుంటూరుకు వచ్చింది. యం. యస్. యం. ఆఫీసులు హుబ్లీ, బళ్లారి, గుంతకల్లుకు మార్చారు. మద్రాసు మృగప్రదర్శనశాలలోని అడవిమృగాలను, పాములను చంపించివేశారు.

గవర్నరు, వారిసలహాదార్లు మాత్రం నగరంలోనే వుంటారు. మద్రాసులో వుండవలసిన కార్యాలయాలు సముద్రతీరానికి దూరంగా మార్చించారు.

మద్రాసు కలెక్టరుఆఫీసు చెట్‌పట్‌కు, కమర్షియల్ టాక్సుశాఖ మాంటురోడ్డు ఖడేరీమాన్ పక్‌కు, చట్‌పట్‌కు పోయినవి. జార్జిటౌన్ పోలీసు కోర్టు రాయపేటకు చేరింది. సహకారసంఘశాఖ కోయంబత్తూరికి, యింపీరియల్ బ్యాంకు హెడ్డాఫీసు మౌంటురోడ్డుకు పోయినవి.

రెవిన్యూబోర్డు సేలంకు; సర్జన్ జనరల్, విద్యాశాఖాడైరెక్టరు అనంతపురుకు; పోలీసుఇన్‌స్పెక్టరుజనరలు, శానిటరీఇంజనీరు, వేలూరుకు; రైల్వే ఇన్‌స్పెక్టరు జనరల్, కోయంబత్తూరుకు; పరిశ్రమలడైరెక్టరు, బళ్లారికి; వ్యవసాయశాఖ, కోయంబత్తూరుకు; స్థానికసంస్థలశాఖ, తంజావూరుకు; కోడ్సు, యుకిగేషన్, పబ్లిక్‌వర్క్సువేలూరు; ఎలిక్ట్రిసిటీశాఖమేజరు చీఫ్‌ఇంజనీర్లు మదరాసుకు; మదరాసు బారకాస్సిల్ నాయుడుపేటలో పుదూరుకు; మద్రాసువిశ్వవిద్యాలయం కోయంబుత్తూరుకు; నేషనల్ బ్యాంకు, చార్టర్డు బ్యాంకు, ఈస్టర్న్ బ్యాంకు సంగంబాకంకు పోయినవి.

అ॥భా॥కాం॥ సంఘసభ

వైసభ ఏప్రిల్ తే 29, 30 దలలో అలహాబాదునందు జరుగును. 28 తేదిన వర్కింగ్ కమిటీ కూడును.

శాసనసభ్యులు, జిల్లాబోర్డుమెంబర్లు ఆయాప్రాంతాల్లో సంచరించాలె.

నెల్లూరుజిల్లా కార్యదర్శిగారిసూచనలు.

ప్రతినిధుల విధి: —

ప్రతిఅసెంబ్లీ మెంబరున్నూ, ప్రతిజిల్లాబోర్డు మెంబరున్నూ, వారి వారి డివిజనులలోను, సర్కిల్లలోను ముఖ్యగ్రామములన్నియు తిరిగి గ్రామస్వయంపోషకసంఘములను, రక్షక శాంతి సైనికులను యేర్పాటు గావించి జిల్లాకాంగ్రెస్‌సంఘమునకు మూడురోజులకొక రిపోర్టుపంపవలెను. దళనాయకులయొక్కయు, జిల్లాకాంగ్రెస్ సభ్యుల యొక్కయు సహకారమును తీసుకొనగోరెదము.

శాంతిసైనికదళ నిర్మాణము.

శాంతిసైనికులను యేర్పాటుచేయుటకు అధికారము నొసగుచు యీదిగువవారిని దళనాయకులుగా నియమించడమైనది. ప్రజలువీరికి చేయూత నొసగి సహాయపడవలెను.

ఈ దళ నాయకులవద్దనే కాంగ్రెసుసభ్యుల ఫారాలుకూడా దొరకునుగాన ఎల్లరు చేరగోరుచున్నాము.

(1) దర్శితాలూకా: ఇడమకంటి బ్రహ్మారెడ్డి, రావిపాటి మహానందిచౌదరి. (2) పొదిలితాలూకా: పింగళి వెంకటసుబ్బయ్య, కైపు వీరారెడ్డి, పి. వీరలింగము (తర్లుపాడు) (3) కనిగిరి తాలూకా: షేక్ మౌలాసాహెబ్. (4) కందుకూరు తాలూకా: మిట్టపల్లి రాధాకృష్ణయ్య, గుజ్జంచెంచయ్య, రావి అప్పయ్య, మండిబ్యాలరామయ్య, కరవది శేషగిరిరావు, ఇంటూరు వెంకయ్య. (5) కావలితాలూకా: తిప్పారెడ్డి యల్లమందారెడ్డి, కూనం నర్సారెడ్డి, పెండెం వెంకటేశ్వరులు, అల్లంపాటి రామచంద్రారెడ్డి, ఒంటేరు వరదారెడ్డి. (6) కోవూరుతాలూకా: కాకు సుబ్బరామిరెడ్డి, కోరాబత్తిన చిన్నయ్య. (7) గూడూరుతాలూకా: ఆనమల్లి సుబ్బరామిరెడ్డి, గుర్జేటి వీరసుబ్రమణ్యము, చిట్టంశెట్టి శేషయ్య. (8) రాపూరు తాలూకా: బోయళ్ళ పెంచల్ నర్సారెడ్డి, కనుపూరు వెంకటరమణారెడ్డి. (9) వెంకటగిరితాలూకా: కమఠం షణ్ముఖం; చీర్లగురునాథం, పొట్టెముత్యాలుగారి సుబ్బరామయ్య. (10) సూళూరుపేట: మంజులూరు చిన్నరాజాశెట్టి, యాగంటి రామలింగం, కొండూరు అప్పలరాజు. (11) నెల్లూరు తాలూకా: గండవరపు హనుమారెడ్డి, మునుకూరు మందరరామిరెడ్డి.

నె॥జి॥కాం॥ సంఘం. 15-4-41. } బొమ్మా శేషురెడ్డి, ప్రధాన కార్యదర్శి.

నెల్లూరుజిల్లా కాంగ్రేసుప్రచారము

కోవూరుతాలూకాలోని ఆల్లూరు, ఇందుపూరు, తలమంచి, వావిళ్ల, పార్లపల్లి, విడవలూరు, పొటుకూరు, ముదివర్తి, ఇనమడుగు, కోవూరు, వగైరా గ్రామములలో మాజీమంత్రి బెజవాడ గోపాలరెడ్డి, జిల్లాకాంగ్రేసు ప్రధానకార్యదర్శి బొమ్మా శేషురెడ్డి, కార్యదర్శి హనుమారెడ్డి, తాలూకా కార్యదర్శి, కోరాబత్తిన చిన్నయ్య, కాకు సుబ్బరామిరెడ్డిగార్లు, ఈనెల 10, 11, 12 తేదులలో సంచారముగావించి ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, యుద్ధపరిస్థితి, గ్రామ స్వయంపోషక, రక్షకసంఘముల అవసరమునుగూర్చి ఉపన్యసించి, కొన్నిచోట్లసంఘములనుగూడ ఏర్పాటు చేసిరి.

9, 10 తేదులలో శ్రీ గోపాలరెడ్డి జిల్లాబోర్డుప్రెసిడెంటు కోదండరామిరెడ్డిగారలు నెల్లూరుతాలూకాలోని తేటపేట, శేబూరు, కామరక, గంగపట్నం, మైపాడు, యిందుకూరుపేట వగైరా గ్రామములలోగూడ ప్రచారము సాగించిరి. — శేషురెడ్డి.

అవీ - ఇవీ

జాతీయ వారోత్సవాలు

నాయుడుపేట ప్రాంతం.

గణపతి, కాశయ్య, శ్రీనివాసులు గార్లు 7 మొదలు 11 వరకు అన్నమేడు, గునుపాటిపాళెం గండంగిరిబ్బ, మున్నగుప్రాంతాలందిరిగి జాతీయ వారోత్సవాలు జరిపి, వివిధరాజకీయవిషయముల గూర్చి ఉపన్యసించిరి. —శ్రీనివాసులు.

కందుకూరు.

6 తేది పతాకవందనము, 7 తేది అఖండ మాత్రియజ్ఞము, 8 తేది ఖద్దరుఅమ్మకప్రచారము. ఏవాడినడ్డిగూడెములలో విద్యార్థుల చదువుకొన ప్రోత్సహించుట, 10 తేది ఖద్దరుహాకింగు—హరిజనపిల్లలకు అభ్యంగనము, 11 తేది వడుకుపోటీ, 12, 13 తేదులు ఖద్దరుహాకింగు జరిగెను. రు 350 లకు అమ్మిరి. మిట్టపల్లి రాధాకృష్ణయ్య అధ్యక్షత క్రింద సభజరిగింది. వడుకుపోటీలో గెలుపొందిన వారికి బహుమతులు యివ్వబడెను. ఇవ్విధంగా జాతీయవారం విజయప్రదంగా జరిగెను.

—ఓ. వి.

వెంకటగిరి టవున్.

తే 13 దికముతం పెద్దిగంగారి అధ్వర్యాన మహాసభ జరిగింది. జలియన్‌వాలాబాగ్ దురంతాలగూర్చిన్నీ, జాతీయవార పరిస్థితులగూర్చిన్నీ, ప్రపంచపరిస్థితులగూర్చిన్నీ, ప్రజారక్షణ సంఘావశ్యకతలగూర్చిన్నీ పి. రామకృష్ణయ్య, చీర్లగురునాథం, బీరం రామనాథం గార్లుపన్యసించిరి.

—చంగల్వరాయునాయుడు.

*

ప్రజారక్షణసంఘాల ప్రచారం.

వైసంఘాల ఆవశ్యకతే మున్నగు విషయముల గూర్చి బీరం రామనాథంగారు వలుగోడు, మెపూరు, చీకోలు, వగైరాగ్రామాదులలో 11, 12, 13 తేదులలో ప్రచారంచేసిరి. —ఓ. వి.

అన్నమేడు

గణపతిగారి అధ్యక్షతక్రింద యువజనసంఘం స్థాపించబడింది. వేమూరు సుబ్బారెడ్డి అధ్యక్షుడుగను, కట్టా చెంచుక్రిష్ణారెడ్డి, యన్. చెంచయ్యగార్లను కార్యదర్శులుగను ఎన్నుకొనిరి.

—ఓ. వి.

గునుపాటిపాళెం

10 తేది మహాసభలో రైతు సంఘస్థాపన జరిగింది. పుట్టారెడ్డిగారు అధ్యక్షులుగను, సబ్బారెడ్డి సుందరరామిరెడ్డి కార్యదర్శిగను ఎన్నుకొనిరి. సభలో రాజకీయఖైదీల వదలాలి, గోపాలన్ నంబియార్ కేసు పూర్తిగా రద్దుచెయ్యాలె, హరిజనులకు మంచినీటిబావిని త్రవ్వించాలె అని తీర్మానములు గావించిరి. —ఓ. వి.

కొవ్వూరులో వీరస్మరణమందిర ప్రవేశోత్సవం.

23 తేది ఉ. 3-58 గం॥కు పైమందిర ప్రవేశోత్సవం జరుపబడును. ఆంధ్ర ప్రముఖులనంతా ఆహ్వానించియున్నారు. 23 తేది:-మందిర ప్రవేశోత్సవం, ప్రచారకసమితి, జమీన్‌రైతుసంఘం, మున్నగు సంఘసమావేశాలు—డాక్టరు మల్లంపల్లి సోమశేఖరశర్మ గారి గాయాపటమును సాంబమూర్తి గారును, కొమ్మారెడ్డిపటమును భారతీదేవిగారును, ఆవిష్కృతము గావింతురు. గజవిల్లి రామచంద్రరావుగారి పటమునుగూడ.

ప్రచారకసమితి కార్యాలయం తెరచుట, ఆం. రా. జమీన్ రైతుకార్యాలయం తెరచుట, మున్నగు కార్యక్రమముగూడ గద్దు. ఇదంతయు శ్రీ శబ్బాప్రగడ మండేశ్వరశర్మగారి ఆమోఘకృషియొక్క ఫలితముకే. —ఓ. వి.

దొడ్లా వరదారెడ్డిగారు

(బా చ్చి)



వీరు 6 ఉ తేదీ దయం పరమపదించిరి.

నెల్లూరు ధరలు

బంగారం	సవర 1-కి	37-0-0
వెండి	తులం 1-కి	0-13-0
మొలగొలుకులు పాతవి	పుట్టి 1-కి	75-0-0
" కొత్తవి	"	65-0-0
పాతబియ్యం 1 రకం	రు 1-కి	6¼ శేర్లు
కొత్త బియ్యం	"	7 శేర్లు
కిర్సనాయిల్	గాలం 1-కి	1-2-0
" డబ్బా		4-7-0

దీ ప్రీమియర్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్-నెల్లూరు

కుదువనగల యేలమునోటీసు.

నెల్లూరు ఉస్మాన్ సాహెబ్ పేట కాపురస్థులు శ్రీ ముత్తరాజు గోపాలకృష్ణరావుగారి తాలూకు మొత్తం 15 తు॥ బరువుగల బంగారు ఒడ్డాణమున్నూ, మరిన్నీ నెల్లూరుటవున్ శ్రీ టి. యం. మోహనరావుగారి తాలూకు మొత్తం 1¼ తులం బరువుగల గాజుల జతయున్ను, 20-4-42 తేదిన ఉదయం 11 ఘంటలకు ఆ త్రోవోట అగ్రహారంలో వుండే మాబ్యాంకుఆఫీసు ఆవరణంలో బహిరంగంగా వేలమువేయబడును. వివరములు వలయువారు ఆఫీసుగంటల్లో బ్రాంచి ఏజంటు వల్ల తెలిసికోవచ్చును.

కె. యస్. హెబ్బార్,
ఏజంటు.
15-4-42.

కొత్తహాలు బాడుగకు గాని. క్రయానికి గాని ఇవ్వబడును.

నెల్లూరులోవుండు న్యూటాకీ పిక్చర్ పాలస్ అనే సినిమాహాలును, అన్ని పరికరములతోటి బాడుగకుగాని, విక్రయానికి గాని యివ్వబడును

వివరములకు:
సౌదాగర్ అహమద్ ఖాన్,
ప్రొప్రయిటరు,
న్యూటాకీపిక్చర్ పాలస్,
నెల్లూరు.

చీనా - జపాను సంరంభము

జపాను ఘాతుకాలు

— కే. సోమయ్యగారు

[గతసంచిక తరువాయి]

"ఎందుకు"? పత్రికాధిపతులు ప్రశ్నించారు.

"చీనా రాడీలు, అక్కడ దాక్కున్నారు" అన్నాడాకమాండరు.

"మాకెవరూ కనబడలేదే, యీ ఉదయం చూచాము."

"ఆ భవనాలు చాలాగట్టివి. రహస్యపు బావికి వస్తువి. వాటిని చైనారాడీలు ఉపయోగించుకుంటారు."

"నీకేలా తెలుసు?"

"నేనే చీనాఅధికారిని అయితే అపని చేసి వుందును."

"అంతమాత్రంచే పవిత్రమైన విశ్వవిద్యాలయం బాంబుచేస్తారా?"

"నాన్ కే విశ్వవిద్యాలయం, జపాను వ్యతిరేకోద్యమానికి పునాది. అక్కడి విద్యార్థులంతా కమ్యూనిస్టు. అందుచే నాశనంచేస్తున్నాం."

"కాని యివి వేసంగి సెలవులు విద్యార్థులెవరూ లేరే."

"నాకదంతా తెలియదు. నేను సైన్యాధికారిని. ఈరోజు నాన్ కే విశ్వవిద్యాలయం బాంబుచేస్తున్నాం. చైనా విశ్వవిద్యాలయాలన్నీ జపాను వ్యతిరేకోద్యమ పునాదులు." కోపంతో అన్నాడు కమాండర్.

"అయితే అన్ని విశ్వవిద్యాలయాలు యిలా నాశనంచేస్తారా."

"క్షమించండి."

అమరుక్షణం బాంబులుపడ్డాయి. విశ్వవిద్యాలయంమీద, పెద్ద లైబ్రరీహాలుమీద, లాబరేటరీలమీద,....ఇంకా మిగిలినవాటిని గడ్డి, కిరసనాయిలుపెట్టి తగులబెట్టారు జపాను సైనికులు. ...నిన్న వీరావేశంలో వున్నజనం, విశ్వవిద్యాలయం తగులబడుతూంటే కళ్ళనీళ్లు కార్చారు. జపాను సైనికులు వెదకి, వెదకి, యువజనులను, విద్యార్థులను కాల్చి చంపేశారు.

పీపింగు, టెంట్సిను, ఇలావిధంగా జపాను ద్రోహానికి లొంగిపోయినవి.

*

జపానుకిప్పుడు షాంఘైమీదపడింది. 4,000,000 ప్రజలతోకూడి దేశంలో 70 పాళ్లు యంత్రపరిశ్రమలు కలిగిన, నవీనపట్టణం షాంఘై. అదికాక యూరోపియను వాణిజ్యసంస్థలన్నీ యిక్కడే వున్నవి. ఈపట్టణంపట్టుకుంటే చైనాకు పెద్దదెబ్బ, గొప్పఓటమి జూలై నెలలోనే, జపాన్ సోల్జరు కనుపడ్డంలేదని, గడబిడచేసి చైనాసైన్యాల కార్యాలయం అంతా వెతికారు. కాని ఒక చైనా నావికుడు, యాంగ్ సీనదిలో దుమికి ఆత్మహత్య చేసుకోబోతున్న ఆ జపాన్ సైనికుణ్ణి పట్టుకువచ్చి అప్పగించాడు. వాడు, జపానువాళ్లుపోగూడదన్న వేశ్యాగృహమునకుపోగా పైఅధికారి పట్టుకున్నాడట. అందుచేత శిక్షింపబడుటకంటే, ప్రాణత్యాగం మేలనుకున్నాడు. కాని ఆగస్టునెలలో యుద్ధం ప్రారంభమైంది. ప్రాతిసంధిమూలంగా, టెన్ట్సిను నగరంలో చైనాసైన్యాలు తరుమబడ్డవి, కాని షాంఘైనగరంలో జపానుసైన్యాలు ఉంచుకొనుటకు హక్కుగూడా ఇవ్వబడింది. అందుచేత 5 వేలకుపైగా సైన్యంతయారుగాఉంది. అదికాక జపానుపత్రికలు, బాంబుప్రూపు ఇళ్లు కట్టుకొని ఉన్నారు. వాళ్లసంస్థలలో రహస్యంగా, ఎన్నోబాంబులు, తుపాకులు దాచబడి వున్నవి. జపాన్ వారి నావికాసంస్థఉన్నది. ఈ విధంగా, టెన్ట్సిన్, పెకింగుపట్టణాలకంటే షాంఘై ప్రమాదావస్థలో ఉన్నది. ఆగస్టు 9 తేదీన ఒక నావికుడు చనిపోయాడు. అంతటితో యుద్ధం ప్రారంభమైంది. దేశమంతా జపాన్ నావలతో నిండిపోయింది, మరిఫిరంగులు మారుమ్రోగాయి. అయినా చీనాసైన్యాలు వెనుకతగ్గలేదు. మూడు నెలలు హోరాహోరీగా పోరాడారు. విపరీత నష్టాలకు గురిఅయినా, జపాన్ సైన్యాలపై చిన్నచిన్న విజయాలను పొందారు. జపాను ఉక్కిరి బిక్కిరిఅయింది, సిగ్గుపడింది. ప్రగల్భాలు హెచ్చయినవి. జపాన్ విదేశాంగమంత్రి హిరోటా "చైనా నడుము విరగగొడతాం" అని పలికాడు. అదేరోజున జపానువైమానికులు ఆసుపత్రుల్ని, ఒకఆసుపత్రిని, పోఫుటాంగ్ అనే కార్మికప్రదేశంలో 200 సుడిపెలను బాంబుచేశారు. ఇంతేకాదు చైనాముఖ్యపట్టణమైన నాన్ కింగు పట్టణంపై విమానదాడి ప్రారంభించారు. అమెరికను రాయబారిని పట్టణంవదిలి పారిపొమ్మని అమెరికనుకార్యాలయంనుండిఆజ్ఞవచ్చింది. కాని రాయబారి పారిపోవుటకు నిరాకరించాడు. నిరపరాధులైన ప్రజలమీద బాంబుదాడులు, దేశమంతటా గగ్గోలెత్తించింది. సెప్టంబరు 22 తేదీన 65 విమానాలు 30 చోట్ల పట్టణంలో దాడిచేసినవి. వార్నింగులేకుండా కాంటన్ పట్టణంపై 12 గంటలసేపు వాల్లుపొర్లుదాడిచేసినవి. 2000 మంది స్త్రీ పురుషులు, బాలురు చచ్చిపోయారు. రాయిటరు కరెస్పాండెంటు యిట్లా వ్రాశాడు.

"ఒక్క గవర్నమెంటు బిల్డింగుకాని, యుద్ధకార్యాలయాలుగాని దెబ్బతినలేకపోవడం, ఆశ్చర్యంగొలిపింది." అని. కాని జపాను వైమానికులకిది ఆశ్చర్యంగొలుపదు. ఎందుకంటే వాళ్ళవుద్దేశ్యం ప్రజలలో భీతి కలగచేయడానికే. అవాళే, చాలాదూరంలోవున్న హాంకో పట్టణంలో 360 యిళ్ళు కూలిపోయినవి. 800 పౌరులు చనిపోయారు. హాన్ కింగులో సెప్టంబరు 25 తారీఖున 98 విమానాలు దాడిచేసి, ఒక రెడ్ క్రాసు ఆసుపత్రిని నేలమట్టం చేసినవి. అందులో షాంఘైనుండి వచ్చిన క్షతగాత్రులైన కాందిశీకులు చనిపోయారు జపాను బాంబులు చీనాపటల నుడిపెలనే ఎక్కువగా మట్టంచేసినవి. ఇవి ఏమి నన్నింకేశమో కాని, స్పెయినులోగూడా చీనాప్రజలే గాయపడ్డారు.

సెప్టెంబరు 18 మంచూరియా స్వాతంత్ర్యదినోత్సవం. అనాడు నాన్ కింగులో గొప్పఉత్సవం జరిగింది. రేడియోలో మంచురాయను జాతీయగీతం మెండటిసారిగా పాడారు. ఈ పాటపాడినందుకే ఎందరో బంధింపబడ్డారు యిదివరకు. టెన్ట్సిన్ విద్యార్థులు, ఒక నాటకాన్ని ప్రదర్శించారు. జపానువిమానాలు పైనవెహరించాయి. 200 గజాలదూరంలో ఒక బాంబుపడింది. కాని ప్రేక్షకులు ఒక్కరూ లేవలేదు. నాటకం అంతమైన తరువాత, యుద్ధగీతాలు పాడుతూ లేచారు. ఆ విద్యార్థి మొన్నటివరకు జైలులో బంధింపబడి, విడిచిపెట్టబడ్డాడు. సి. ఐ. డి. కావలా యింకా ఉంది.

షాంఘైలో ఘోరంగా యుద్ధంసాగుతూంది. యిళ్లు తగులబెట్టి పొగఅడ్డుగా శత్రువులని ఫిరంగులతో కాలుస్తున్నారు. మంటలు ఆరకుండానే, ఆ ప్రదేశాల్లో మళ్లాముష్టియుద్ధం జరుగుతూంది. సంకులసమరంలో చైనీయులదే పైచెయ్యిగా ఉంది. పట్టణమంతా, 30 లక్షలమంది వాలంటీర్లుగా చేరారు. సైనికులకు, గోనెసంచులు, జోళ్లు, తయారుచేయడం, హాండుగ్రైనేట్లు సప్లయిచేయడం, బట్టలు, సబ్బు, పుస్తకాలు, మొదలగునవి యుద్ధరంగంలోకి ఫిరంగిమ్రోతల మధ్య తీసుకుపోయ్యేవారు. (మిగతా మరు సంచికలో)

కొనేటప్పుడు ట్రేడు మార్కు గమనింపుడు


జామాఆయిల్

వివిధరకముల నొప్పులకును. బాధలకును.

అన్నిచోట్ల అమ్మబడును.

అమర్ చెంద్. శోభాచెంద్ P.T. మదరాసు.

మునిపుంగవుని మహామహిమ.



రు 5000 బహుమతి

24 ఘంటలలో మీరు యౌవనులు కావచ్చును.

"గోల్డన్ పిల్సు" అత్యద్భుతమైన శాస్త్రపరిశోధన. దీనిని సేవింప మొదలుపెట్టిన 24 గంటలలోనె 15 సంIIల చిన్నవారగుదురు. ఆశ్చర్యమును కలిగించును. దేహదార్ఢ్యము, శక్తి ఏర్పడును. నీరసము, జ్ఞాపకశక్తి తగ్గుట, నిద్రపట్టకుండుట, మానసిక శారీరకబలహీనత మున్నగువాటివలన బాధపడుచుండిన మీకు క్రొత్త ఆశవున్నది. ప్రసిద్ధిగాంచిన యీమందు మీకు యౌవన పటుత్వమునిచ్చును. దీని అద్భుత ప్రభావమును స్వీట్జరిగండులో ముసల్వాలపైనను, చెట్లపైనను వాడిచూచిరి. వాడినఆకులు కూడ మళ్లీ మామూలు రంగుకువచ్చినవి. దీనిని సేవించిన ముఖలావణ్యము అవయవసౌష్టవము నాటికి నాటికి వృద్ధికమగును. వెంటనే "గోల్డన్ పిల్సు" సేవింపమొదలిడుడు మందు సేవించుటకు ముందు మీ ఫోటోను ఒక నెల తరువాత ఫోటోను తీసి తేడా గమనించండి.

హెచ్చరిక:- మా అద్భుతపరిశోధనలో ప్రభావములేదని బుజువుచేయు వారికి రు 5000 లు రొక్కము బహుమతి యొసంగబడును. స్త్రీ పురుషుల ప్రేమ విజృంభించుటకు యింతకంటె వేరేలేదు.

30 దినాలు సీసా 5—0—0

15 దినాలు ,, 3—0—0

డా॥ ఎ. సాంబమూర్తి, చికాకోలు.



డోంగ్రేగారి

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు

పుష్టియున్ను, బలమున్ను ఆరోగ్యము నిచ్చును.

యస్. కె. వేలు & సన్సు

(గడియారాలు - కంటిఅద్దాలు)

ఎలక్ట్రిక్ క్లాక్సు, గోడగడియారాలు, చేతిగడియారాలు, టేబిల్ మీద ఉంచుకునే మున్నగు అన్నిరకముల గడియారాలు, కంటి అద్దములు సేవలు అన్ని మావద్ద దొరుకును.

యస్. కె. వేలు అండ్ సన్సు,

ట్రంకురోడ్డు - నెల్లూరు.

నమ్మకమైన

నగలదుకాణం

నమ్మకము, త్వరగా యిచ్చుట, కొత్తరకాలు-వీటికి ప్రసిద్ధికెక్కిన అంగడి ఏది?

★

గుండాల వెంకట సుబ్బారెడ్డి & సన్సు

చిన్నబజారు :: నెల్లూరు.

(బ్రాంచి - ట్రంకురోడ్డు, నెల్లూరు)

కుష్ఠు బొల్లి : వగైరా

కుష్ఠు, బొల్లి మేహవ్యాధులు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స: వివరాలకు ఉచితం. బి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) ప్రొప్రయిటరు జి. వి. రెడ్డి, గోపాలపురం తా॥ గో॥ జిల్లా

కాకర్ల కామాక్షయ్యగారి

పక్షవాత నివారిణీ డిపో.

మా "భువనేశ్వరి గుళికలు" (రిజిష్టర్డు) పక్షవాతం, కుష్ఠవాతం, చచ్చు, తిమ్మిర్లను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. కా॥ కామాక్షయ్యగారి ఫోటో ట్రేడ్ మార్కుగల ఔషధము మాత్రమే వాడుడు. ఇంకెవరినమ్మించినది నమ్మరాదు.

ఒక నెలకు కావలసిన మందుల కిట్ రూ. 6—0—0 ప్యాకింగ్ పోస్టేజి ప్రత్యేకము.

కాకర్ల వెంకటప్పయ్య,

నేటివ్ డాక్టర్, పక్షవాత స్పెషలిస్టు

188 కాకర్లవారివీధి, నెల్లూరు.

క్రిప్సు తెచ్చిన రాయబారం విఫలమైంది.

నేడు అపార అధికారాలు, జన్మాంతరంలో స్వర్గం తెచ్చానంటాడు క్రిప్సుదొర;

చచ్చిన తర్వాత అది ఎంత స్వర్గమో అలావుంచి, బ్రతికివుండగా రూపాయిలులేని యీ వుత్తసంచితో ఏలావ్యవహరించమంటా వయ్యా, అంటుంది కాంగ్రేసు.

కాంగ్రెస్ ఎందుకు నిరాకరించింది:

భారతీయులకు యీసమయంలో దేశరక్షణ బాధ్యత లేనంటే యీఅధికారం శూన్యమగుటే గాకుండా కేవలం అవహాస్యరంకూడా కాగలదు. క్రిప్సుసూచనల ప్రకారం యుద్ధసమయంలో భారతదేశం స్వతంత్రంగావుండజాలదు. స్వతంత్రప్రభుత్వంగా వ్యవహరింపజాలదు. భారతీయులు స్వతంత్రులనీ, తమరక్షణభారము తమదే ననీ భారతీయులకు విశ్వాసం కలగాలి. అంతవరకూ కాంగ్రెసు యీ బాధ్యతవెంతమాత్రం వహింపజాలదు. యీసమయంలో ప్రజలఉత్సాహం అవసరం. ఉత్సాహం ప్రజలలో లేనంటే వారు తమ విద్యుక్తధర్మం నిర్వహింపజాలరు.

ప్రస్తుతభారతీయకేంద్రరాష్ట్రీ ప్రభుత్వములు తమ బాధ్యతలను నిర్వహింపజాలవు. ప్రజా ప్రతినిధులే యీపనిచేయగలవారు. ప్రజలకు స్వాతంత్ర్యమును, తద్వారా బాధ్యతను అప్పజెప్పితేనే వారు తమ దేశరక్షణబాధ్యత వహింపగలరు.

క్రిప్సుసూచనలందు యుద్ధానంతర వ్యవహారములనుగురించియేఉంది. దేశమును విభజింపు సూచనలుకూడా యిందులో కనబడుతున్నవి. సంస్థానప్రజలవిషయం అందులో కనబడదు. వారు అంగటిలో సామానువలె పరిగణింపబడుచున్నారు. రాష్ట్రములకు స్వాతంత్ర్యమునొసగు సిద్ధాంతములు అతి అపాయకరములు. రాష్ట్రాలకు విడిపోయ్యేహక్కు ఇవ్వడం గొప్పలోపం. అన్నిటికంటే ముఖ్యమైనది నేటి దేశసంరక్షణము. దీనివిషయంలో తీవ్రమైనమార్పులు జరిగకుంటే ఉపయోగంలేదు. గనుక వెంటనే కేంద్రంలో సంపూర్ణాధికారంగల జాతీయప్రభుత్వం ఏర్పడకుంటే ఈ సూచనలు అంగీకరింపలేకపోయాము.

ముస్లింలీగ్:

ఇండియాలో స్వతంత్రంగల యూనియనులు రెండుమూడు ఏర్పడుటకు అవకాశం కల్పింపబడ్డందున పాకిస్తాన్ సూచన అంగీకృతమైనా, ప్రధానవిషయంలోనే ఎక్కువమార్పులు జరగాలి. అట్టివి మార్పుదానికంతమాత్రం వీలులేదని బ్రిటిషు ప్రభుత్వం నిష్కర్షగా చెప్పినందున యీసూచనలను ముస్లింలీగువారు అంగీకరింపజాలరు.

క్రిప్సు ప్రకటన:

కాంగ్రెస్ ముస్లింలీగుల తీర్మానాలు తనకు అందినతర్వాత 11 వ మధ్యాహ్నం క్రిప్సుగారు పత్రికాప్రతినిధులయెదుట యీలాగ ప్రకటించారు—

కాంగ్రెసుతో రాయబారాలు దీర్ఘంగా జరిగినవి. అన్నివిషయాల అభిప్రాయాలు అందినవి. డిఫెన్సువిషయంలో తీవ్రమైన చర్చలు జరిగినవి. మూకు అంగీకారం కుదరలేదుగనుక బ్రిటను ప్రకటన తాను ఉపసంహరించుకుంటుంది; చర్చలు మాత్రం నిష్కపటసహృదయంతో జరిగినవి. క్రొంగానీ, ద్వేషంగాని కనబడలేదు. భారతదేశమునకు అపాయం రానున్నది. అందరూ భారతదేశాన్ని కాపాడవలెను. గ్రేట్ బ్రిటన్ తనకు చేతనైనంతసహాయం చేస్తుంది. చీనావారికి యితరులకు గల్గిన ఘోరములు ఇండియాలో స్త్రీలకు, బిడ్డలకు కలుగకుండా చూచుకోవలెను.

★

అఖిలభారత రేడియోద్వారా తన రాయబారాన్ని గురించి క్రిప్సు ప్రసంగించెను. తాను తెచ్చిన సూచనలను భారతీయులు తిరస్కరించినందుకు విచారపడెను. భారతీయులకునూ బ్రిటిషువారికి సమాధానం కలుగుటకు చాలా చిక్కులున్నవని. అన్నిపార్టీలు సంపూర్ణస్వాతంత్ర్యం అవసరమంటూ విధానాలలో కలియుటలేదు. బ్రిటనుకు ఇండియాకు దేశరక్షణవిషయంలో కలయిక కుదరలేదు. వెంటనే ఇండియాకు సంపూర్ణ స్వాతంత్రం కావాలి అంటుంది కాంగ్రెసు. అది జరిగే పనికాదు. కాంగ్రెసు ఒడబడితే వెంటనే జాతీయప్రభుత్వం స్థాపించవచ్చుగాని దానిని చక్కబరచుటకు వాకుశక్తి లేకపోయినది! దీనికంతా నేనే బాధ్యుడను. ఎవరినీ నేననను. ఇరుదేశాలమధ్య చిరకాలంగావుండే అవిశ్వాసం రూపుమాసిపోలేగాని, సరియగు రాజీ కుదరదు. ఇది ప్రథమ ప్రయత్నం కావచ్చు. తిరిగీ ప్రయత్నం జరగవచ్చు. జపానువారి రాక్షసకృత్యాలను కనులారచూస్తు, వారి వాగ్దానాలకు మీరెంతమాత్రమూ లోబడవద్దు.

జవహర్లాల్:

సర్ స్టాఫర్డుప్రసంగంలో చాలా సవరణలు కావాలి. మేము అమెరికా ప్రతినిధి కర్నల్ జాన్సన్ మధ్యస్థంకోరలేదు. మేము ఎవరి మధ్యస్తమూ ఎప్పుడూకోరలేదు. కోరము. అనవసరంగా రూజ్ వెల్టుపేరును పైకిలాగినారు. వ్యవహారమంతా క్రిప్సుతోనేజరిగింది. జాన్సన్ ఊరకే కల్పించుకున్నారు. అంతమాత్రమే.

బ్రిటిషుగవర్న్మెంటుకిమీద ఇండియాసమస్యవిషయంలో జోక్యం కలుగజేసుకోదన్నారు. తమ ఉరులలో తామే తగుల్కొన్న బ్రిటను ఏమిచెయ్యగలదు? ఇండియాలో ఆర్థిక రాజకీయాభ్యుదయానికి అడ్డుతగులడంకంటే బ్రిటను ఇంకేమి చెయ్యగలదు. ఈదేశ సంరక్షణ జరగాలి అంటే ప్రజలే చెయ్యాలి తమ జాతీయప్రభుత్వం ద్వారా.

ప్రతి భారతీయుడును విదేశపాలనమును నిరసించాలి—పాలితగానీ, క్రొత్తదిగానీ. తిలకంచి తమ ఇక భారతమునకు ప్రాణంపోయిందన్నమాట. ఇది ఒక వ్యక్తిచేయుగల పనిగాదు. జాతీయప్రభుత్వం చెయ్యాలి. జాతీయప్రభుత్వం ప్రజలలో ఉత్సాహం కల్పించి! నడిపించాలి. ఇండియాసమస్యలోవచ్చిన చిక్కే అది.

కాంగ్రెస్: శాంతియే శరణ్యము

గాంధిగారు హారిజన్ పత్రికలో యీలా వ్రాశారు:—

దౌర్జన్యరాహిత్యమును కాంగ్రెసుకు కేవలకవచముగా నొసగితిని. దానిని రాజకీయులలోకి ప్రవేశపెట్టాలిఅంటే వేరేమార్గంలేదు. దక్షిణాఫ్రికాలో ప్రయోగించినపుడు కూడా ఒక కవచముగనే వాడితిని. అచటిప్రదేశము చిక్కని. ప్రజాసంఖ్య కొద్ది. కనుక తేలికగ నెరవేరింది. యిచటిదేశము విశాలమైనది. ప్రజలు అక్కడక్కడా దూరంగావున్నారు. అందరను సులభంగ చేర్చుటానికిగానీ, మంచిశిక్షణయిచ్చుటకుగాని సులభంగాదు. అప్పటికే ఇచట జయప్రదంగా జరిగిందంటే ఆశ్చర్యం! ఇంకా బాగాజరగవలసింది గాని జరుగలేదు. గాని వాకుమాత్రం నిరాశయేమాత్రంలేదు. దౌర్జన్యమే ప్రధానసూత్రంగా ప్రారంభించితేంటే అది నాతోనే ముగిసేది. నాలోనే అనేకలోపాలున్నవి. గనుక నావలెనే లోపాలుండే స్త్రీలతోను, పురుషులతోను యీ మహాసముద్రం యీదుతున్నాను. ఒకవేళ యీ ఓడరేవును ఇంకా చేరకున్న, ఉపాయకు కొట్టకొనిమాత్రం పోలేదు, మాఅదృష్టం.

—

ఆంధ్రరాష్ట్రీ రైతుసంఘమువారి అధ్యర్యమున ఈగలాటా రోజులలో ప్రజలమధ్య శాంతిభద్రతలు కాపాడుటకై ప్రజారక్షణ సంఘాలను ఏర్పాటుచెయ్యాలిఅని, అట్టి సంఘసభలు వచ్చేనెల 7 దిలోపల జరిగించవలెననీ, ఇంతవారకు ఈ విషయంలో పనిచేయువారు పైసంఘానికి తెలియపరచవలెననీ, ఆం॥ రా॥ ప్రజారక్షణ సంఘ కార్యదర్శిగారు వ్రాయుచున్నారు.

డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తి

శాస్త్రి బెజవాడ (లేక) రాజమంద్రి

వారి యీక్రింది మందులు యీక్రింది వ్యాధులకు ఆరోగ్యముగ పనిచేయును.

ఆరోగ్యసుధ

సమస్త కాల సమాయవ్యాధులకు 60 మా. 4-0-0

స్త్రీ సుధ

స్త్రీల సమస్త గర్భాశయవ్యాధులకు ,, 3-0-0

ఆనందసుధ

బలహీనత, సమస్తవ్యాధులకు 8 డా॥ 2-8-0

ప్రదరామృతము

స్త్రీల శ్వేతరక్తప్రదరములకు 60 మా॥ 4-0-0

ప్రమేహ సుధ

సమస్త శుక్రనష్టములకు 60 మా॥ 4-0-0

రక్తసుధ

చర్మవ్యాధులకు, రక్తవ్యాధులకు 60 మా॥ 4-0-0

దివ్యసుధ

గర్భిణీస్త్రీల సమస్తవ్యాధులకు 60 మా॥ 4-0-0

సర్వసుధ

ముష్టిమైథునము, నరములబలహీనతకు ,, 10-0-0

ఇంకనూ శాస్త్రీయమగు సమస్తాయుర్వేదౌషధములును, ఆయుర్వేదోపకరణములు వైద్యగ్రంథములును దొరకగలవు. కేటలాగు ఉచితం.




డాక్టర్ సి. ఎ. కె. చార్య

పల్సు స్పెషలిష్టు

బృందావనం,

నెల్లూరు.



ఆంధ్రదేశమునందు నాడీపరీక్షించి, సాధ్యాసాధ్యములు నిర్ణయించుటయందు అగ్రగణ్యులు, దీర్ఘవ్యాధి చికిత్సయందు నిపుణులు.

కన్సల్ టేషన్ ఫీజు రు. 1-0-0

టవున్లో ఇంటికి వచ్చుటకు 2-0-0

గురువారం సాయంత్రంనుంచి, ఆదివారం సాయంత్రం వరకు నెల్లూరులో నుందురు.

పక్షవాతమునకు-

ఎంతకాలంనుంచి ఉన్నా సరే!

ఎంత తీవ్రంగా ఉండినా సరే!

కాళ్లుచేతులు క్షీణించిపోయినా సరే!

ఈమందు వాడిన అమోఘంగా పనిచేయును. పక్షవాత రోగులు వెంటనే యీమందును ఉపయోగించి ఈవ్యాధినుండి విముక్తులుగండి.

వారం మందు 5-0-0

డాక్టరు బొమ్మా కేశవులు,

(పక్షవాత స్పెషలిస్టు) పంతపేట . నెల్లూ

నకిలీ మందులనుచూచి మోసపోకుడు

అమృతాంజనము



అన్నినొప్పులను నిర్మూలించుటయందు

40 సంవత్సరములుగా ప్రఖ్యాతి గాంచిన

దివ్యమ్ అమృతము

అమృతాంజన్ లిమిటెడ్: బొంబాయి, మద్రాసు, కలకత్తా.

యుద్ధం

వసంతికాల యుద్ధసన్నాహాలు:

నాజీమిత్రులు వసంతకాలంలో తుద్ధిప్రయత్నంచేసి విజయం సంపాదింప దలచినట్లు తెలుస్తోంది. నూరిపరాడి ప్రసంగంలో రాజీసూచనలు చెయ్యడం హిట్లరులక్షణం. అదేవిధంగా రాజీ సూచనలను వాలు కపారికూడ ప్రకటించినాడు. రష్యాను ఆనాటమకు బ్రిటను మిత్రులు సహాయపడాలిఅనీ, దానికి ప్రత్యామ్నాయంగా జపాను విజృంభణాన్ని తాను అరికట్టుతూ, అక్రమిత ప్రదేశాలలో కొన్ని సౌకర్యాలు కలిగిస్తాననీ, సూచించినట్లు వార్త. బర్గేరియా గవర్నమెంటు వారిలకు పాదాక్రాంతం అగుటవలు, ఫ్రాన్సులో పెటేనుప్రభుత్వం పోయి లావల్ ప్రభుత్వం యేర్పడుటయూ, వసంతకాలసన్నాహానికి ప్రాతిపదికలే. టర్కీతోటి సల్లాపము లింకను చెర్లాటముల క్రిందికిరాలేదు. గానీ టర్కీ అపాయస్థితిలోనే వుంది. మాల్టామీద 2 వారాలుగ జరుగుతుండే విమానదాడులతీవ్రత లిబియారంగానికిగా గావించబడనుండు ప్రయత్నాలుకావాలి. ఫ్రెంచి ప్రభుత్వము తన నౌకదళంతో ఇంగ్లండు నెదుర్కోవచ్చు, లేదా తననౌకలతో లిబియాలోని రోమల్ సేనానికి తోడ్పడవచ్చు. రష్యన్‌రంగి శ్రేణులంతటా నాజీసైనిక సమీకరణము గనబడతూంది. అన్నిరంగాలలోనూ సంఘర్షణలు బలీయంగా వుంది. బాల్టిక్ ప్రదేశంలో నాజీసేనలు విపరీతంగా చేర్చబడినవి. యీజిప్టుమీదకో? సిరియా, ఇరాక్, ఇరానులమీదుగా, అరేబియా సముద్రంలో జపాన్ మిత్రులను కలియుటకో? కాకసస్ ప్రాంత్యంలోని నూనెబావులను కబళించుటకో?

యుద్ధరంగాలు:

ప్రకటనలనుబట్టి సముద్రయుద్ధం విపరీతంగా సాగుతూవుంది. అట్లాంటిక్ నందు మిత్రమండలికి నౌకానష్టం కొంతవుందని అంగీకరింపబడ్డది. పసిఫిక్ రంగంలో ఇండియారంగం అపాయకరంగా వుంది. బంగాళాఖాతంలో శత్రునౌకలుగస్తీ చేస్తున్నవి. మనవర్తకనౌకలు చాలా ముంచబడినవి. సింహళ సమీపంలో మనవారివి విమానవాహకనౌక "హెర్మీస్" ఇతరరెండు డిస్ట్రాయర్లు, మునిగిపోయినవి. ఇంకనూ జపానువారి విమానవాహకనౌకలు ఇతర యుద్ధనౌకలు బంగాళాఖాతములో తిరుగుతూవున్నవి.

పసిఫిక్కు:

ఫిలిప్పయిను దీవులలో బాటాన్ పతనమూ, కారిజడార్ సంకులసమరమూ జరుగుతూవుంది. బర్మాలో పట్నం తర్వాత పట్నం పడిపోతూండడంచేత మన సైనిక పంక్తులు కడుజాగ్రతగా ప్రాణనష్టం కలుగకుండా తిరోగమనము చెయ్యవలసివస్తుంది. కాని చైనాసహాయంలో మనవారి తీవ్రప్రతిఘటన సాగుతూవుంది. ఆస్ట్రేలియాయందు మెకార్థరు నాయకత్వం క్రింద అమెరికనులు, ఆస్ట్రేలియనులు తీవ్రప్రతిఘటన చేయుటకు తయారైనారు.

ఇండియాకు అపాయం:

విదేశ మిలిటరీవేత్తల ఊహాలవలనూ, యిండియా గవర్నమెంటువారి ప్రకటనలవల్లనూ, జరుగుతుండే వ్యవహారములవల్లనూ, ఇండియా కూ దృఢ అపాయం తప్పదని తేలుతూంది.

క్రిప్సు రాయబారం:

క్రిప్సు రాయబారంవల్ల దేశీయుల సహాయం కొరకు వేచియుండిన మిలిటరీశాఖవారి, రాయబార విఫలతవల్ల సన్నాహాలను అతివేగంగా జరిగింపు తుంటున్నారు. ప్రపంచ మంతయునూ ఈ సంగ్రామ తురంగాలు యిండియా, రష్యాలని ఎదురుచూస్తున్నారు. ఇండియాలో రాజకీయ విభేదాలవల్ల, ఉత్సాహంతగ్గింది. గానీ, తిరుగా ఈ రాయబారాలు చెలరేగుతాయనీ, రాజీపడుతామనీ, ఇండియా పోరాటంలో కలిసునసీ, ఆశలుపెడవస్తూనే యున్నవి.

రష్యను భవిష్యత్తు:

యిండియాతర్వాత భవిష్యత్తును తేల్చగలది రష్యనరంగం. నాజీలు పురోగమింపక మునుపే, టిమోషెంకోసేనలు దక్షిణరంగంలో మంచిదెబ్బ తీయగలవనీ, నాజీపతనానికి అంతటితో ప్రారంభమని అంటారు.

రష్యాలో దినమూ సోవియట్లు విజయాలు వింటున్నాము. ఇవి కేవలం స్థానికములే. కీలక ప్రయత్నముల ఫలితాలే, తీవ్రసమస్యలను పరిష్కరించగలిగి వుంటవి.

నెల్లూరు బాలభటసంఘం.

6 తేది కమిటీమీటింగులోని తీర్మానములు:. కో. ఆ. బ్యాంకివారిచ్చిన విరాళానికి కృతజ్ఞత, బోధనకేంద్రము మే నెలలో యిందుకూరుపేటలో పెట్టవలెను, మే ప్రథమవారం జనరల్ బాడీ జరగవలెను, టి. యస్. వెంకట్రామన్ గారి అకాలమరణానికి సానుభూతినిచ్చుట, ఇవీ తీర్మానములు. —బి. వీ

మీకు తెలుసునా?

అరేబియాను పాలించే రాజా ఇబిన్ సాద్‌కు పొత్తుగా చదువురాదు. ఆయన్ని సహాయులకోలున్నంతే లెక్కతెలియక వేగముగా హాయ్యే ఒంటెలపగుసునుబట్టి తనకు అర్థమయ్యేట్టు చెప్పమన్నాడట.

ఔను! పూర్వం ప్రయాణదూరాన్ని మైళ్లు కొలతలలో గాక ఘడియలబడకతో చెప్పేవాళ్లుగా. అలానే యిదొక మానంగా ఎందుకుండకూడదు?

★

ఇబిన్‌సాదుకు 120 మంది, అతని రాలా నూటముప్పైమంది కొళ్ళాలట. వీరి సంతానంలెక్క, హైదరాబాద్ నవాబ్ గారిఐశ్వర్యం లెక్క, ఎవడు చెప్పగలడు?

★

ప్రపంచంలో 1½ కోటినుండి జ్యూ మతస్తులు (యూదులు) న్నారు. వీరిలో పోలండులో 30 లక్షలు, రష్యాలో 30 లక్షలు, రుమేనియాలో 8 లక్షలు, అమెరికా సంయుక్త రాష్ట్రాల 44 లక్షలు, జర్మనీలో 3 లక్షలు, ఇంగ్లండులో 3 లక్షలు, ఫ్రాన్సులో 2½ లక్షలున్నారు.

✶

'న్యూగినీ'లో మనుష్యులను చంపితినే 'క్యానిబల్' అనేజాతివారున్నా మనుష్య మాంసం మామూలుగా తినరు. అది దుర్భిక్షం వల్ల అది ఏర్పడ్డ ప్రాంతాల 40 మందినిచంపి అభ్యాసానికి ఆహారంచేస్తారట.

నెల్లూరు వినాయక హాల్లో
19-4-42 నుండి
ప్రతిభావారి
పార్వతీ
* కళ్యాణం *



జి. రాధాకృష్ణయ్య, జి. శేషాచలం, పారుపల్లి సత్యనారాయణ, పారుపల్లి సుబ్బారావు, కె. శ్రీనివాసరావు, గాదేపల్లి రామయ్య, ఆర్. నటేశయ్య, ఇ. సుందరరామయ్య, కోలంద వేలు.

●

ఆనాడు పార్వతీ పరమేశ్వరుల పెండ్లి చూచేభాగ్యం మనకు లేకపోయెనని చింతింపనక్కర్లేదు. ప్రతిభావారి పుణ్యాన యీనాడు వెండితెరమీద కనులపండువుగా చూచి తరించండి.

డైరెక్టర్:
జి. బలరామయ్య.

కవి: కవికోకిల దువ్వూరు రామిరెడ్డి.
ఆర్టు: టి. వి. యస్. శర్మ.

Sol Distributors:
Famous Talkies, Nellore

Printer, Publisher, and Editor: N. V. Rama Naidu, Zamin Ryot Power Press, 168 Danduvari St, Nellore